అనుదినం జనస్వరం

నవతెలంగాణ

12 పేజీలు సమగ్ర తెలుగు దినపత్రిక భద్రాచలం

ఆదివారం 06, ఏప్రిల్ 2025

www.navatelangana.com



రాములోరి కళ్యాణానికి రారండోయ్...!

ప్రత్యేక అనుబంధం

రాములోరి కళ్యాణానికి రారండోయ్

నవతెలంగాణ -భద్రాచలం రూరల్

స్వాగతం ఇదే కనుమా..... సుస్వాగతం ఇదే గనుమా... జనులందరికీ స్వాగతం పలకగా విశ్వ వసు నామ సంవత్సరం రామ సంభవం రోజైన నవమి నాడు అభిజిత్ శుభలగ్నమున కమనీయం రమణీయం శ్రీకరం శుభకరం సీతారాముల కళ్యాణం అంటూ మిథిలాపురి నాలుగు దిక్కుల రామ నామము జపిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు పట్టు వస్త్రాలు సమర్పించగా వైష్ణవ సంప్రదాయంలో రామదాసు చేపించిన మూడు పథకముల మంగళసూత్రంతో దశరథ మహారాజు ప్రథమ కుమారుడైన రామచంద్ర స్వామి కళ్యాణమాడగా జానకి దోచిట నుండి మోహన రాముడి శిరస్సుపైనుండి జారిన ఆణిముత్యాల తలంబ్రాలతో నాటి జానకిపురి నేటి భద్రగిరిలో జరిగిన సీతారాముల పరిణయ వేడుకలను చూసేందుకు దేశ నలుదిక్కుల నుండి వచ్చిన జనసమూహం శ్రీరామ నామ జపంతో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక చింతతో తిలకించగా భూలోకములో జరుగుచున్న ఆధ్యాత్మిక అద్భుతంగా కొనసాగునుండగ రాములోరి కళ్యాణానికి రారండోయ్ అంటూ నవతెలంగాణ అందిస్తున్న ఆధ్యాత్మిక ప్రత్యేక సంచిక మీకోసం....

నవతెలంగాణ

ఖండాంతరాలు దాటినా.. జన్మభూమిపై తరగని ప్రేమ..!

- విద్యాభివృద్ధికి విశేష కృషి
- ఆలయాల అభివృద్ధిలో తాళ్ళూరి వంశీయులు..
- వీరన్న, వేణుగోపాల స్వాములకు స్వర్ణ కిరీటాలను చేయించిన ప్రవాస భారతీయులు





నవతెలంగాణ-బూర్గంపాడు

ఖండాంతరాలు దాటి అమెరికాలో స్థిరపడినా.. తండ్రి చూపిన బాటలో పయనిస్తూ జన్మభూమిపై మమకారంతో అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తూ విద్యాసంస్థల అభివృద్ధికి నిధులు అందించడమే కాకుండా విద్యార్థులకు సైకిళ్ళను పంపిణీ చేయడంతో పాటు తమలో ఆధ్యాత్మిక ఆలోచనలతో ఆలయాల అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తున్న తాళ్ళూరి పంచాక్షరయ్య కుమారులైన ప్రవాస భారతీయులు తాళ్ళూరి జయ శేఖర్, తాళ్ళూరి రాజశ్రీ కృష్ణలు మరో సారి వారి ఔధర్యాన్ని చాటుకున్నారు. మోతగడ్డ వీరభద్రుడికి తాళ్ళూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ తాళ్ళూరి పంచాక్షరయ్య కుమారులు తాళ్ళూరి జయ శేఖర్ దంపతుల చేతులు మీదుగా రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను శివరాత్రి పర్వదినం రోజున అందజేశారు. అదేవిధంగా ఇరవెండి గ్రామంలో కొలువై ఉన్న సంతాన వేణుగోపాల స్వామి వారికి తాళ్ళూరి జయశేఖర్ -నీలిమ దంపతులు రూ.25 లక్షల బంగారు కిరీటాన్ని బహూకరించారు. మొదటి నుండి ఆధ్యాత్మిక భావంతో ఆలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న జయశేఖర్ దంపతులు తన సొంత గ్రామాల్లో కొలువై ఉన్న మోతెగడ్డ వీరన్న స్వామి ఆలయం, సంతాన వేణుగోపాల స్వామి ఆలయాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదు. ప్రతి సంవత్సరం మోతెగడ్డ వీరన్న వద్ద జరిగే శివరాత్రి ఉత్సవాలలో అనేక రూపాలలో సహాయ సహకారాలు ఇచ్చే తాళ్ళూరి పంచాక్షరయ్య కుటుంబం సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహెూత్సవం తంతును మొత్తం పంచాక్షరయ్య చేతుల మీదుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయంగా చెప్పుకోవచ్చు.

నిరంతరంగా కొనసాగుతున్న ట్రస్ట్ సేవలు :

తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు దూరంగా ఉన్న బాలికలకు సుమారు 400 మందికి సైకిళ్లను ఈ సంవత్సరం విద్యా సంవత్సరం గాను అందించిన చారిటబుల్ ట్రస్టు భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల అభివృద్ధికి సైతం నిధులను సమకూర్చారు. తాళ్ళూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే క్రీడలను సైతం అదే స్థాయిలో ప్రోత్సహిస్తున్నారు. ప్రధానంగా నెహ్రూ కప్ నిర్వహణలో అగ్రభాగం పంచాక్షరయ్య ట్రస్ట్‌దే. అలాగే భద్రాచలంలో నిర్వహించే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు సైతం చారిటబుల్ ట్రస్ట్‌దే అగ్రభాగంగా నిలుస్తుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

సేవా కార్యక్రమాలతో మరింత ముందుకు కొనసాగుతాం : ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ

తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవలను నిరంతరం కొనసాగిస్తామని ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ పేర్కొన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ... .విద్యాభివృద్ధికి ట్రస్టు ఆధ్వ ర్యంలో ఉమ్మ డి ఖమ్మం జిల్లాలో బాలికల విద్యాభివృద్ధికి సైకిళ్ళ పంపిణీ చేశామని ఆయన తెలిపారు. విద్య, వైద్య, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలను అందిస్తున్నామని ఆయన తెలిపారు.





రైతులకు భరోసా భద్రాచలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

వేలాది ఎకరాలకు ప్రాతినిధ్యం వహిస్తూ వందలాది మంది రైతులకు భరోసా కల్పించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా భద్రాచలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పేరుగాంచింది. విభజన అనంతరం పోలవరం ముంపు పేరుతో భద్రాచలం మండలంలో ఉన్న వ్యవసాయ భూములు అధిక శాతం ఆంధ్రాలోకి వెళ్లిపోయాయి. పరిమిత రైతులతో అతి చిన్న సొసైటీగా మిగిలిపోయినప్పటికీ, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సొసైటీని నమ్ముకున్న రైతులకు అండగా నిలిచింది. అంతే కాకుండా ఆంధ్రలోకి వెళ్లిపోయిన భూములకు సంబంధించిన రైతులకు కూడా కావలసిన సలహాలు సూచనలు అందిస్తూ విస్తీర్ణంలో చిన్నదైనా ప్రాధాన్యతలో మాత్రం ఇతర ప్రాంత పెద్ద సొసైటీలకు ఏమాత్రం తీసిపోకుండా నిరంతరాయంగా రైతులకు భరోసాను కల్పిస్తూ ఆదర్శవంతంగా భద్రాచలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిలుస్తుందని చెప్పాలి. విభజన అనంతరం జరిగిన సొసైటీ ఎన్నికలలో 2020 ఫిబ్రవరి 19న అధ్యక్షులుగా అబినేని శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన నేతృత్వంలో నాలుగేళ్లుగా రైతులకు పూర్తిస్థాయిలో భరోసాను కల్పించడమే కాకుండా వ్యవసాయ మెలుకులపై వ్యక్తిగతంగా అవగాహన కల్పిస్తూ రైతులకు సొసైటీని చేరువ చేశారు. 2020 సంవత్సరం నాటికి 150 మంది రైతుల సభ్యత్వం కలిగి కేవలం 20 లక్షల రైతు రుణ పరిమితికే ఉన్న సొసైటీని రైతులను ప్రోత్సహిస్తూ సుమారు కోటి రూపాయల రుణ సామర్థ్యాన్ని పెంచడంలో కృషి చేశారు. రైతు రుణమాఫీ సమయంలో కూడా విభజన సమస్యలతో రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లారు. 45 మంది రైతులకు రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేపించడంలో భద్రాచలం సొసైటీ కృషి ఈ ప్రాంత రైతులు మర్చిపోలేనిదని చెప్పాలి. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ రైతులకు మేలు చేసే సలహాలు సూచనలు అందిస్తూ నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటున్న భద్రాచలం సొసైటీ ముంపు పేరుతో ఆంధ్రాలోకి వెళ్ళిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలిపితే మరింత సమర్థవంతంగా రైతులకు సేవలు అందించే అవకాశం ఉంటుందని సొసైటీ చైర్మన్ అభినేని శ్రీనివాసరావు నవ తెలంగాణతో స్పష్టం చేశారు.



సర్వం 'నవమి'

- శ్రీరాముని జన్మదినాన్ని సూచించేదే నవమి
- రామయ్య రాజ్యాధికారం..కళ్యాణం రోజూ ఇదే..
- శ్రీరాముని వినయ విధేయతలను చాటే నవమి



" రాముని పేరెత్తితే గుర్తొచ్చేది ధర్మం...ఆయన పాటించిన నీతి...ఆయన ధర్మాన్ని ఇప్పటికీ లోకాలన్నీ కీర్తిస్తాయి. 'రామో విగ్రహవాన్ ధర్మ:' అంటూ శత్రువులు కూడా ఆయన్ను స్తుతిస్తారు. 'శ్రీరామ రామ రామేతి...రమే రామే మనోరమే..సహస్త్ర నామ తత్తుల్యం...రామనామ వరాననే..' అని భక్తులు శ్రీరామున్ని సేవిస్తారు.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ప్రతీ యుగంలో ఓ అవతారం ఎత్తుతాడని ప్రతీతి. అలా త్రేతాయుగంలో రామావతారం ఎత్తాడని రామాయణ ఇతిహాసాలు చెబుతున్నాయి. చైత్రశుద్ధ నవమి నాడు లోకాలన్నింటిచే నమస్కరించబడే, పూజించబడే శ్రీరాముడు జన్మించాడు. రాముని పేరెత్తితే గుర్తొచ్చేది ధర్మం...ఆయన పాటించిన నీతి...ఆయన ధర్మాన్ని ఇప్పటికీ లోకాలన్నీ కీర్తిస్తాయి. 'రామో విగ్రహవాన్ ధర్మ:' అంటూ శత్రువులు కూడా ఆయన్ను స్తుతిస్తారు. పితృధర్మం, మాతృధర్మం, భాతృధర్మం, స్నేహ ధర్మం, పత్నీధర్మం, ఋషుల ధర్మం...ఇలా అన్ని ధర్మాలు తెలిసినవాడు...ఆచరించినవాడు శ్రీరాముడు.

శ్రీ మహావిష్ణువు ఏడో అవతారమే శ్రీరాముడు...

రామ నవమి మహావిష్ణువు ఏడో అవతారంగా చెప్పే శ్రీరాముని జన్మదినాన్ని సూచిస్తోంది. శ్రీరాముడు త్రేతాయుగంలో చైత్రశుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. ఈ ప్రకారంగా ప్రతీ ఏటా చైత్రమాసంలో అమావాస్య తర్వాత వచ్చే 9వ రోజును 'శ్రీరామ నవమి'గా గుర్తిస్తారు. ఇదీ చైత్ర నవరాత్రుల ముగింపును కూడా సూచిస్తుంది. 14 సంవత్సరాలు వనవాసం చేసి, ఆ తర్వాత రావణ సంహారం గావించి సీతాసమేతంగా తిరిగి అయోధ్యకు చేరిన శ్రీరాముడు చైత్రశుద్ధ నవమినాడే పట్టాభిషిక్తుడయ్యాడు. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈ ముహూర్తాన్నే జరిగిందని భక్తుల విశ్వాసం. అందుకే శ్రీరామ నవమి రోజున దేవాలయాల్లో ఈ ఘట్టాలన్నింటినీ నిర్వహిస్తారు. సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని వేడుకగా జరుపుతారు. సీతారాములను పల్లకిలో ఊరేగిస్తారు. భద్రాచలంలో ఆనవాయితీగా నిర్వహించే ఈ శ్రీరామ నవమికి తానీషా ప్రభువులు మొదలు నేడు ముఖ్యమంత్రుల వరకూ ప్రతియేటా ప్రభుత్వ లాంఛనాలతో వేడుక జరిపిస్తారు. కళ్యాణానికి స్వామివారి దంపతులకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

వినయ విధేయ రామ...

తండ్రి మాట కోసం...పినతల్లి కోరిక కోసం రాజకాంక్షను వదిలి రాముడు అడవుల పాలయ్యాడు. శివ ధనస్సు ఎత్తే సత్తా ఉన్నా గురువు విశ్వామిత్రుడు ఆజ్ఞాపించే వరకు దాని జోలికి వెళ్లలేదు. గురువు మాటకు లోబడి ఉన్నాడు. అంతటి వినయ విధేయతలు కలిగిన వాడు. తానే దేవుడైనా...పరుశు రామున్ని ఎదురించే సత్తా ఉన్నా శివ ధనస్సును విరిచిన సమయంలో కోపంతో ఊగిపోతున్న పరుశురామునికి ఎదురు తిరగలేదు. ప్రశాంతంగా పరశురాముడు అన్నమాటల్ని విన్నాడు తప్ప తిరిగి ఒక్కమాట కూడా అనలేదు. ఆయన సవాల్‌ను స్వీకరించి శివ ధనస్సును పైకెత్తాడు. తానే విష్ణు రూపాన్ని అని లోకానికి తెలియజేశాడు.

స్థిత ప్రజ్ఞుడు శ్రీరాముడు...

శ్రీరాముడు స్థిరప్రజ్ఞుడు. తనకు దక్కుతుందన్న రాజ్యం క్షణాల్లో చేజారిపోయింది. వనవాసం వెళ్లాల్సి వచ్చింది. రాజభోగాలు అనుభవించాల్సిన సమయంలో ఆకులు అలములు తినాల్సి వచ్చింది. ఓవైపు భార్య వియోగం...మరోవైపు రాక్షస బాధ, చిన్నవయస్సయినా కూడా ఏమాత్రం చలించలేదు. సైన్యాన్ని పోగు చేశాడు...మిత్రులను పెంచుకున్నాడు...రాక్షస సంహారం చేసి భార్యను తిరిగి పొందాడు. చేసిన సాయాన్ని ఎన్నడూ మర్వకూడదని రాముడు చెప్తాడు. కృతజ్ఞత ఆయన రక్తంలోనే ఉంది. అందుకే సీత జాడ తెలుసుకున్న హనుమంతున్ని బిడ్డలా చూసుకున్నాడు. అతనికి ప్రేమను పంచాడు. తను గెలిచిన రాజ్ఞానికి మిత్రుడు విభషనునికి పట్టాం కట్టాడు. సుగ్రీవునికి మకుటం అందించాడు. రావణ రాజ్యం గెలిచినా లంక నుంచి చిల్లిగవ్వ కూడా తెచ్చుకోలేదు. రావణ రాజ్యంపై ఆశపడిన లక్ష్మణున్ని వారించాడు. 'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ' అంటూ సొంత రాజ్యాన్ని గుర్తు చేశాడు. ఉన్న ఊరు కన్నతల్లితో సమానమని సూచించాడు.

శాస్త్రీయతను చాటే నవమి నైవేద్యం

శ్రీ రామనవమికి ఇచ్చే నైవేద్యం, పానకం ఇలా అన్నీ శాస్త్రీయతను చాటేవి. ఆరోగ్యకరమైనవి. బెల్లంపొడి, నీళ్ల, యాలకుల పొడి, మిరియాల పొడి, శంఠిపొడి వేసి తయారు చేసిన పానకం శరీరంలో ఉష్ణోగ్రతలను తగ్గిస్తుంది. పెసర పప్పు, పచ్చిమిర్చి, పచ్చి కొబ్బరి, మామిడి కాయతో తయారు చేసే వడపప్పుతో బాడీకి కావాల్సిన ప్రొటీన్స్ లభిస్తాయి. పానకం, వడపప్పుతో జీర్ణవ్యవస్థ సైతం మెరుగుపడుతుంది. గ్యాస్టిక్ సమస్యలు తొలగుతాయి. వేసవి మొదలైన సమయంలో వచ్చే రామ నవమితో శరీర ఉష్ణోగ్రతల్లో సమతుల్యత నెలకొంటుంది.

చట్టాల పేరుతో పేదలను ఇబ్బంది పెట్టడం సరైనది కాదు

- భద్రాచలంలో ఇసుక ర్యాంపుని ప్రారంభించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలో గత వారం ఆరంతస్తుల భవనం కూలిన ఘటనను సాకుగా చూపిస్తూ నిరుపేదలు నిర్మించుకుంటున్న చిన్న చిన్న ఇంటి నిర్మాణాలను పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చి నిలిపివేయటం సరైనది కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సారెడ్డి అన్నారు. శ్రీరామనవమికి భద్రాచలం పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి ఈ ప్రాంత అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. గత వారం రోజుల నుండి పట్టణంలో చిన్న చిన్న ఇల్లు నిర్మించుకుంటున్న పేదవారికి పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో నర్సారెడ్డి నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. నాసిరకంగా బహులంతస్తులు నిర్మిస్తున్నప్పుడు చోద్యం చూసిన పంచాయతీ రెవిన్యూ అధికారులు ఆ భవనం కూలితే ఆ ఘటనను సాకుగా చూపించి పేదవాళ్లపై ప్రతాపం చేయడం సరైనది కాదని అన్నారు. గిరిజన చట్టాలను సీపీఐ(ఎం) ఎప్పుడు గౌరవిస్తుందని, ఆ చట్టాలను కాపాడేందుకు పార్టీ కట్టుబడి ఉందని, అదే సందర్భంలో పేదల ఇళ్లకు ఆటంకాలు సృష్టించడం సరైనది కాదని ఆయన స్పష్టం చేశారు.

భద్రాచలంలో ఇసుక ర్యాంపును ప్రారంభించాలి..

భద్రాచలంలో ఇసుక ర్యాంపు లేక రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఐటీడీఏ అధికారులు గాని జిల్లా మంత్రులు స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు గాని చొరువ చూపకపోవడం వల్ల ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణ వ్యాప్తంగా వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్న నేపథ్యంలో వెంటనే భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపును ప్రారంభించి సామాన్యులకు అందుబాటులో ఇసుకను తీసుకురావాలని కోరారు. గతంలో ఇసుక ర్యాంపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం పిసా చట్టం ద్వారా గ్రామసభను ఏర్పాటు చేసి వెంటనే ఇసుక ర్యాంపును ప్రారంభించాలని నర్సారెడ్డి కోరారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ప్రకృతి సహజ సిద్ధ అందాలకు నిలయం భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం





- పాపికొండల పర్యటన ఓ ప్రత్యేకం
- ఏజెన్సీ నయగార బొగతా జలపాతం
- ప్రకృతి అందాలకు పుట్టినిల్లు మారేడుమిల్లి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

దేశ నలుమూలల నుండి భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులకు ఆధ్యాత్మిక భావనతోపాటు భద్రాచలం ఏజెన్సీలో కనువిందు చేసే పర్యటక ప్రదేశాలు ఎన్నో ఉన్నయి. అందులో ప్రధానంగా బోటులో ప్రయానించే పాపికొండల అందాలు, నయగార జలపాతాన్ని తలపించే భోగత జలపాతం, ఆరోగ్యకరమైన అభిరుచులను అందించే మారేడు మిల్లుతోపాటు చింతూరు పరిసర ప్రాంతాలలో ఆహ్లాదకరమైన జలపాతాలు యాత్రికులను కట్టిపడేస్తాయి అనడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదని చెప్పాలి.

పాపికొండల ప్రయాణం అద్భుతమైన అనుభవం

గోదావరికి ఇరువైపులా ఉన్న ప్రకృతి అందాలు గుట్టలపై ఉండే గిరిజన గుడేలు ఆకు పచ్చని రంగులో ఆకాశాన్ని తాకేందుకు పోటీ పడుతున్న పాపికొండల అందాలు అందమైన ప్రకృతి సందర్శకులను భక్తులను ఆకట్టుకునే విధంగా ప్రకృతి రమణీయ ప్రదేశాలు జలపాతాలు పాపికొండల వీక్షణకు నదిలో ప్రయాణం గోదావరి పొరవళ్ళు అభయారణ్యంలో జలపాతాలు ఇరువైపుల పచ్చని దుప్పటి కప్పుకున్నట్టు కనిపించే కొండలు గోదారమ్మ పరవళ్లను వీక్షించే పాపికొండల మధ్య నదిలో ప్రయాణం పర్యాటకులకు మధురానుభవం.

భద్రాచలం నుండి 70 కిలోమీటర్ల దూరంలో వీఆర్‌పురం మండలం పోచవరం పెర్రి పాయింట్ నుంచి ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి 10 గంటల 30 నిమిషాలు మధ్యలో ప్రారంభం అయ్యి మధ్యలో పేరంటాలపల్లి వద్దనున్న ప్రాచీన శివాలయం వద్ద బోటు ఆపి ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ గుడిని గిరిజనులు నిర్వహిస్తున్నారు. గుడి ఆవరణలో గుట్టపై నుంచి జాలువారే నది జలాలని తీర్ధంగా పుచ్చుకుంటారు. పేరంటాలపల్లిలో గిరిజనులు తయారుచేసిన వెదురు బొమ్మలు వస్తువులు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఉంటాయి. అక్కడి నుండి పాపికొండలకు బయలుదేరి పాపికొండలు సందర్శించి తిరిగి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల 30 నిమిషాలకు పోచవరం పెర్రి పాయింట్ వద్ద ముగుస్తుంది. సుమారు 6 గంటలు పాటు 70 కిలోమీటర్లు గోదావరి నది జల విహారం చేసే అద్భుత అవకాశం ఈ యాత్రలో పర్యాటకులకు కలుగుతుంది.

రాత్రి వేళలో వసతి సౌకర్యం

పాపికొండలకు వెళ్లే పర్యాటకులకు కొండల మధ్య రాత్రి వేళలో నిశ్శబ్ద వాతావరణంలో గోదావరి ప్రవాహం శబ్దం ఇసుక తిన్నెలు వెన్నెల అందాలను ఆస్వాదించాలంటే వెదురు హార్సులో రాత్రివేళ బస్స చేయాల్సిందే.

ఏజెన్సీ నయగారం బొగత జలపాతం

బొగత జలపాతం భద్రాచలం నుండి 120 కిలోమీటర్ల దూరంలో ములుగు జిల్లా వాజేడులో ఉంది. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జలపాతం దీనిని తెలంగాణ నయగారా అని పిలిచే బొగతా జలపాతం అందాలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ అడవులలో కురిసిన వర్షంతో చీకుపల్లె వాగు పొంగి ఎత్తైన కొండల నుంచి దట్టమైన అడవుల నుంచి భారీగా వరద నీరు బొగత జలపాతంకి చేరుకొని ఇక్కడ సందర్శికులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. 50 అడుగుల ఎత్తులో నుండి జలపాతం పరవళ్ళు తొక్కుతున్న దృశ్యాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి.

ప్రకృతి అందాలకు పుట్టినిల్లు మారేడుమిల్లి ఇక్కడ విందు భలే పసందు

భద్రాచలం నుండి చింతూరు మీదుగా మారేడు మిల్లి వెళ్లే ఘాట్ రోడ్ ప్రయాణం జీవితంలో మర్చిపోలేని అనుభూతిని చేరవేస్తుంది. రోడ్డుకి ఇరువైపులా పచ్చదనంతో నిండిన దట్టమైన చెట్లు మనల్ని రారమ్మని ఆహ్వానించినట్టు సయ్యాటలాడుతాయి. ఇక్కడ అడవి అందాలు సరికొత్తగా పలకరిస్తాయి. చుట్టూ దట్టమైన అడవులు ఎత్తైన కొండలు ఓంపులు తిరిగే రహదారులు జలజల పారి సెలయేర్లు ఉరికే జలపాతాలు వాగులు వంకలతో సందర్శకులను ఎంతగానో ఆకర్షిస్తాయి. విలక్షణమైన గిరిజన జీవనశైలి విభాగమైన ప్రకృతి అందాలలో మారేడుమిల్లి సొంతం. ఇక్కడ గిరిజనులు వారు సొంతంగా ఇంటిలోన కూరగాయలు పప్పు దినుసులు పండ్లు వంటివి మందులు లేకుండా సేంద్రియ పద్ధతిలో పండించి వారం సంతలో సరసమైన ధరలకే అమ్ముకొని జీవనం సాగిస్తారు.



శ్రీ సీతారామ ఎలక్ట్రానిక్స్‌లో కేంద్ర ప్రభుత్వ రాయితీతో సోలార్ సిస్టం

- బ్యాంకు రుణంతో పాటు

రూ.78,000 రాయితీ పొందే అవకాశం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పీఎం మోదీ సూర్య ఘర్ ముప్త బిజిలి యోజన పథకం కింద రూ.78 వేల రాయితీతో సోలార్ సిస్టం పొందే అవకాశాన్ని భద్రాచలం శ్రీ సీతారామ ఎలక్ట్రానిక్స్ కల్పిస్తున్నారు. భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి రోడ్డులో ఉన్నటువంటి శ్రీ సీతారామ ఎలక్ట్రానిక్స్ 15 సంవత్సరాల గ్యారెంటీతో సోలార్ సిస్టం అందుబాటులోకి తీసుకొచ్చారు. పీఎం మోడీ సూర్య గర్ మఫ్ట్ బిజిలి యోజన పథకం కింద 1 కే డబ్ల్యూ సోలార్ సిస్టం విలువ రూ.80000 కాగా కేంద్ర ప్రభుత్వం 30 వేల సబ్సిడీని కల్పించగా వినియోగదారుడు కేవలం రూ.50 వేలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా 2 కే డబ్ల్యూ సోలార్ సిస్టం రూ.1,45,000 కాగా రూ.60000 కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వగా వినియోగదారుడు రూ.85000 మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది. 3 కే డబ్ల్యు రూ.1,88,000 కాగా కేంద్ర ప్రభుత్వ రాయితీ రూ.78,000 పోను రూ.1,10,000 వినియోగదారుడు భరించాల్సి ఉంటుంది. 5 కె డబ్ల్యూ రూ.290 000 కాగా మోడీ సూర్య ఘర్ పథకం కింద రూ.78,000 రాయితీ పోను రూ.2,12,000 వినియోగదారుడు చెల్లిస్తే సోలార్ సిస్టం సొంతం కానుంది. రోజురోజుకు పెరిగిపోతున్న విద్యుత్ అవసరాల రిత్యా సోలార్ సిస్టంని వినియోగించడం ద్వారా ఆర్థిక ప్రయోజనంతో పాటు విద్యుత్ ఆదాతో పాటు భారీగా వచ్చే విద్యుత్ బిల్లు నుండి ఉపశమనం పొందే అవకాశం కలుగుతుంది. పట్టణంలోని శ్రీ



సీతారామ ఎలక్ట్రానిక్స్‌లో అన్ని రకాల సోలార్ అండ్ గ్రేట్ సిస్టమ్స్, సోలార్ పంప్ సెట్స్, సోలార్ స్ట్రీట్ లైట్స్ తోపాటు సోలార్ ఫెన్సింగ్ కూడా అందుబాటులోకి తెచ్చారు. అన్ని విధాలుగా వినియోగదారుడికి లాభం చేకూర్చే సోలార్ సిస్టం కావలసిన వారు 8639623863, 8790032083, నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సీతారామ ఎలక్ట్రానిక్స్ యాజమాన్యం కోరుతుంది.

ఆధ్యాత్మిక అద్భుతం భద్రాచల దివ్య క్షేత్రం

17వ శతాబ్దంలో నిర్మించిన దేవాలయం

- వైష్ణవ అర్చక స్వాములచే పూజల అందుకునే భద్రాద్రి రామయ్య
- మిథిలాపురిలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

దక్షిణ భారత వనిలోనే అత్యంత ప్రతిష్ట కలిగిన దివ్య క్షేత్రాలలో ఒకటైన భద్రగిరిలో ఉన్న సీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి ఎన్నో అద్భుతాలు చారిత్రాత్మక విశేషాలు కలిగి ఉన్నాయని చెప్పాలి.

1674 సంవత్సరంలో రామదాసు నిర్మించిన ఆలయం

17వ శతాబ్దం రెండో భాగంలో కంచర్ల గోపన్న భద్రాచలం తహసీల్దార్‌గా ఉన్న సమయంలోనే పవిత్ర గోదావరి నది తీరాన సీతారామచంద్ర స్వామి వారికి ఆలయాన్ని నిర్మించాలని లక్ష్యంతో క్రీస్తు శకం 1674 సంవత్సరంలో భక్త రామదాసు ఈ ఆలయాన్ని నిర్మించగా ప్రభుత్వానికి తెలియకుండా ఆలయ నిర్మాణం కోసం ఖజానాకు సంబంధించిన ధనాన్ని వినియోగించారని గోల్కొండ సంస్థానంలో ఒక చెరసాలలో బంధించారు. కంచర్ల గోపన్న భక్తికి మెచ్చిన సాక్షాత్తు శ్రీరామచంద్ర స్వామి వారి చెరసాల నుండి విడిపించేందుకు గోల్కొండ సంస్థాననందిషుడైన సుల్తాన్ కానిస్యకు దివ్య రూపంలో కనిపించి గోపన్నను విడిపించడానికి కావలసిన సొమ్మును చెల్లించాడని చరిత్రకారులు చెబుతుండగా బంధికాన నుండి విడుదలైన గోపన్న శ్రీరాముని కీర్తిస్తూ తెలుగులో అనేక సంకీర్తన రచించాడు.

మూలమూర్తులకు ప్రత్యేకతలు


రామాలయాలలో ఉండే శ్రీరామ విగ్రహం సహజంగా రెండు చేతులతో మానవుని రూపం పోలి ఉంటుంది. కానీ భద్రాచలం దేవాలయం ఉండే శ్రీరామచంద్ర స్వామి వారు నాలుగు చేతులతో శ్రీరాముని కుడి చేతిలో బాణం ఎడమ చేతిలో విల్లు ధరించి విష్ణుమూర్తి మాదిరిగానే కుడి చేతిలో శంకు ఎడమ చేతిలో విష్ణు చక్రం ధరించి దర్శనం ఇస్తారు. ఇతర దేవాలయాలలో సీతాదేవి రాముని పక్కన నిల్చోని ఉంటుంది. కానీ భద్రాచలం దేవాలయంలో స్వామివారి ఎడమ తొడపై కూర్చొని సీతమ్మ తల్లి దర్శనం ఇవ్వటం ఇక్కడి ప్రత్యేకత అంతేకాకుండా మిగిలిన దేవాలయాలలో సీతారాములు ఇరువురికి రెండు పీటలు ఉండగా భద్రాచలంలో మాత్రం ఒకే పీఠం ఉంటుంది. ఇతర దేవాలయాలలో లక్ష్మణ స్వామి రాముడికి కుడివైపున ఉంటే భద్రాచలంలో మాత్రం ఎడమవైపున ఉండటం విశేషం. ఇన్ని ప్రత్యేకతలు గల సీతారాములను పూజలు నిర్వహించేది తమిళనాడులోని శ్రీరంగం నుండి రామదాసు చే తీసుకురాబడిన ఆరు వంశాలకు చెందిన శ్రీ వైష్ణవ ఆచార్యుల కుటుంబాలు ఇప్పటికీ భద్రాచలంలో నిత్య పూజలు నిర్వహిస్తూ ఉంటారు.

1960లో నిర్మించిన (మిథుల పూరి) కల్యాణ మండపం

1960 సంవత్సరంలో కల్లూరు చంద్రమౌళి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనే అధ్యక్షులుగా రామాలయ జీర్ణో ధరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. సీతారాములకు కల్యాణ మండపాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో రాష్ట్ర నలుమూలలు తిరిగి లక్షలాది రూపాయలను విరాళాలుగా పోగుచేసి తమిళనాడులోని రామందాపురం జిల్లాకు చెందిన శిల్పాచార్యులు గణపతి స్థపతిని ఆహ్వానించారు. కళ్యాణ మండపం నిర్మాణానికి సరైన రాయి కోసం తమిళనాడులోని దిండి వనంలో ఉన్న శిలను గుర్తించి అక్కడి నుండి కొత్తగూడెం వరకు రైల్లో తరలించి కొత్తగూడెం నుండి గోదావరి ఒడ్డు వరకు లారీలలో తరలించిన పెద్దపెద్ద రాతి శిలలను ఇసుకలో నెట్టుకుంటూ వచ్చి లాంచీల ద్వారా భద్రాచలానికి చేర్పించారు. అలా తీసుకొచ్చిన శిలలతో 500 మంది శిల్పులు మూడు లక్షల ఖర్చులతో సకల కళా శోభవితమైన కల్యాణ మండపాన్ని నిర్మించారు. అలా నిర్మించిన కళ్యాణ మండపాన్ని మిథిలా ప్రాగణం అని పిలుస్తుంటారు. ఆ మిధులాపురిలోనే భూలోకంలోనే అత్యంత అద్భుతమైన ఆధ్యాత్మిక వేడుకైన సీతారాముల కళ్యాణం మహెూత్సవాన్ని ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున వైష్ణవ సంప్రదాయంలో రామదాసు చేపించిన మంగళసూత్రాలతో రాష్ట్ర ప్రభుత్వం నుండి సమర్పించే పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలతో వేలాది మంది భక్తుల సమక్షంలో వైష్ణవ సంప్రదాయంతో సీతారాముల పరిణయ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

ఎన్నో సంప్రదాయ ఉత్సవాలకు నిలయం

సాక్షాత్తు రాముడు నడియాడైనా నేలైన భద్రగిరిలో కొలువై ఉన్న సీతారామచంద్రస్వామి వారికి ఎన్నో సంప్రదాయ ఉత్సవాలను నిర్వహిస్తూ ఉంటారు. ప్రధానంగా సీతారాముల కల్యాణ బ్రహ్మోత్సవాలతో పాటు అదే స్థాయిలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు స్వామివారి నదీ తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుక అని చెప్పాలి. అద్యోత్సవ ఉత్సవాల సందర్భంగా స్వామివారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చి అనంతరం పావన గోదావరి నదిలో హంస వాహనంపై వివరించి తెప్పచం వేడుకలను నిర్వహిస్తారు. అనంతరం ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇస్తారు. వీటితోపాటు సంప్రదాయ బద్ధమైన శబరి స్మృతి యాత్ర పోకల దమ్మక్క పేరుతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆదివాసి గిరిజనుల చే నిర్వహించడం సంప్రదాయంగా వస్తుంది. అంతేకాకుండా నిత్య కళ్యాణాలను స్వామివారికి నిర్వహిస్తుంటారు. చారిత్రాత్మకమైన సాక్షాలు కలిగిన భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నకు ఎన్నో ఆధ్యాత్మిక అద్భుత విషయాలు విశేషాలు ఉండటం చేతనే ఈ ఆలయాన్ని దక్షిణ అయోధ్యగా కీర్తిస్తారు.





వాస్తు నమ్మకాన్ని నిలబెడుతున్న విజయ దుర్గ వాస్తు ప్లానర్స్



రెండు తెలుగు రాష్ట్రాలలో సేవలు
ఇంటి నమూనా ఇవ్వటమే కాకుండా కావలసిన అన్ని సలహాలు, సూచనలు ఇస్తున్న కుక్కునూరి రమేష్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

మనిషి జీవితంలో అత్యంత ప్రాధాన్యత గలది తన సొంత ఇంటి నిర్మాణం తనతోపాటు తన కుటుంబ సభ్యులు తరతరాలపాటు సుఖ సంతోషాలతో జీవించాలన్న లక్ష్యంతో ఇల్లు నిర్మించుకుంటారు అన్న విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటువంటి ఇంటి నిర్మాణంలో ఎటువంటి వాస్తు దోషాలు లేకుండా నాలుగు దిక్కులు పూర్తిస్థాయిలో సరైన కొలతలతో వాస్తు పద్ధతిలో నమోనాను రూపొందించడమే కాకుండా శంకుస్థాపన ముహూర్తాని సైతం చూపిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న విజయదుర్గ వాస్తు ప్లానర్స్ పై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం. భద్రాచలం పట్టణానికి చెందిన కుక్కునూరి రమేష్ నిర్వహిస్తున్న విజయదుర్గ వాస్తు ప్లానర్స్ వాస్తుతో పాటు జ్యోతిష్యం యంత్ర ప్రతిష్ట జన్మ నక్షత్రం బట్టి నవరత్న ధారణ అంశాలను తెలుపుతూ విశిష్ట ఆదరణ పొందుతున్నారు. గృహ నిర్మాణాలు కార్యాలయ నిర్మాణాలతోపాటు వివిధ ఆధ్యాత్మిక కేంద్రాల నిర్మాణాలకు కావలసిన వాస్తు సలహాలను ఇవ్వటమే కాకుండా ద్వారాలు కిటికీలు వెంటిలేటర్స్ ఉండాల్సిన స్థానాలను చూపుతూ శంకుస్థాపన ముహూర్తాలు గుమ్మాల ఏర్పాట్ల ముహూర్తాలతో పాటు పూర్తి ఇంటి నమూనాలను గీసి ఇవ్వటమే కాకుండా కావలసిన అన్ని సలహాలు, సూచనలను రమేష్ వాస్తు ప్లానర్ అందిస్తున్నారు.

భద్రాచలం పట్టణంలోని ఆర్.నాగేశ్వరరావు వీధిలో చర్ల రోడ్డులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన విజయదుర్గ వాస్తు ప్లానర్స్ భద్రాచలం పట్టణంతో పాటు చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, వెంకటాపురం, వాజేడు, కుకునూరు, వేలేర్ పాడు, పినపాక, అశ్వారావుపేట, ఇల్లందు నియోజకవర్గాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ గ్రామాలకు వాస్తు సేవలు అందించడమే కాకుండా ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, బాపట్ల, విజయవాడ, అమరావతి వంటి మహా నగరాలలో సైతం విజయదుర్గ వాస్తు ప్లానర్స్ సేవలను అందిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రధాన పట్టణాలతో పాటు గ్రామాలలో సైతం వాస్తు జ్యోతిష్యం యంత్ర ప్రతిష్ట కోసం 9912405017, 9542682815 నెంబర్లను సంప్రదించాలని కుక్కునూరి రమేష్ నవతెలంగాణ ద్వారా కోరారు.

దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన
పుణ్యక్షేత్రం పర్ణశాల

అలనాటి సీతారామ లక్ష్మణ సమేత వనవాస దృశ్యాలు నేటికీ సజీవ సాక్ష్యాలు

- సీతా కుటీర ప్రదేశం, నార చీరెల ప్రాంతం ఆలయ చరిత్రకు ఇతిహాసాలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం :





పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రం దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం. ఈ ఆలయం భద్రాచల రామాలయానికి అనుబంధ ఆలయం కాగా అదే తరహాలో ఇక్కడ నిత్య పూజలు నిర్వహిస్తారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం దేశంలో వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకు చెందిన భక్తులు సైతం ఇక్కడికి వస్తుంటారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది... సీతారామ లక్ష్మణ స్వామి వారు వనవాస సమయంలో ఇక్కడికి వచ్చారని ఈ ప్రాంతంలోనే మూడు సంవత్సరాల పాటు ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయి. ఆనాడు దండకారణ్యంగా ఉన్న పంచవటిలో కుటీరం ఏర్పాటు చేసుకుని అటవీ ప్రాంతంలో లభించే పండ్లు పలహారాలు తింటూ ఇక్కడ గడిపిన ఆనవాళ్లు నేడు సజీవ సాక్ష్యం....

కుటీర ప్రాంతంలో :

వనవాస సమయంలో మాయలేడి ఆ ప్రాంతానికి రావడం, మాయ లేడి చర్మంతో తనకు వస్త్రం కావాలని సీతాదేవి రాముడిని కోరడం, సీత దేవి కోరిక మేరకు రాముడు మాయలేడిని సంహరించడానికి అడవికి వెళ్తాడు. మాయలేడికి రాముడు బాణం సంధించిన సమయంలో ఆ మాయలేడి లక్ష్మణ, లక్ష్మణ అంటూ చనిపోతుంది. అది విన్న సీతాదేవి లక్ష్మణ మీ అన్నయ్యకు ఏదో కష్టం వచ్చినట్లు ఉంది అంటూ లక్ష్మణుడికి తెలుపుతుంది. వదిన మాటను కాదనలేక లక్ష్మణుడు మూడు రేఖలు గీసి గీత దాట వద్దని వదిన సీతాదేవికి తెలిపి అడవికి వెళ్తాడు. ఆ సమయంలో రావణాసురుడు జంగం వేషంలో బిక్షాటనకు వస్తాడు. జంగమును చూసిన సీతాదేవి చెలించి పండ్లు ఫలహారాలతో లక్ష్మణ రేఖలు దాటి బయటకు వస్తుంది. ఆ సమయంలో రావణాసురుడు తన నిజ స్వరూపం ప్రదర్శించడంతో సీతాదేవి మూర్చిల్లి కింద పడిపోతుంది. దీంతో రావణాసురుడు తన చేతితో భూమిని పెకిలించి గోదావరి దాటి రథం గుట్ట మీదుగా లంకాపురం తీసుకువెళ్తాడు. రావణాసురుడు తీసుకువెళ్లిన గుట్టను ఇప్పటికీ రథం పుట్టక అని పిలుస్తారు. దీంతోపాటు సీతాదేవిని రావణాసురుడు తీసుకు వెళుతున్న సమయంలో జటాయు పక్షి అడ్డుకుంటుంది. ఆ సమయంలో రావణాసురుడు తన ఖడ్గంతో జటాయు పక్షిని సంహరిస్తాడు. జటాయు పక్షి రెక్క విరిగి ఎటపాక ప్రాంతంలో పడ్డ ఆనవాళ్లు సైతం ఉన్నాయి...

సీతా నార చీరల ప్రదేశం :

పర్ణశాలకు వచ్చిన భక్తులు రాముడి దర్శనం అనంతరం సీత కుటీర ప్రదేశంతో పాటు, నార చీరల ప్రాంతాలను సందర్శించి పర్ణశాల ఆలయ విశిష్టతను తెలుసుకుంటారు. సీతాదేవి వనవాస సమయంలో స్నానమాచరించడానికి సీతవాగు ప్రాంతానికి వెళ్ళేది. ఓ రోజు సీతాదేవి స్నానమాచరించడానికి నీళ్లు లేకపోవడంతో లక్ష్మణస్వామి లక్ష్మణ గుట్టకు బాణం వేసి నీళ్లు రప్పిస్తాడు. పర్ణశాలకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టను ఇప్పటికీ లక్ష్మణ గుట్ట అని పిలుస్తారు. సీతాదేవి స్నానమాచరించిన సమయంలో పండ్లు పలహారాలు తినడానికి ఏర్పాటు చేసుకున్న వామన గుంటలు, సీతాదేవి అర వేసుకున్న రంగురంగుల చీరల ఆనవాళ్లు, రాముడు ఆర వేసుకున్న ఉత్తరేణి, రాతి సింహాసనం, రాముడి పాదం వంటి అలనాటి ఆనవాళ్లు నేటికీ చెక్కుచెదరలేదు. దీంతోపాటు లక్ష్మణ స్వామి సూర్పనక్క చెవులు కోసిన ప్రాంతం కూడా ఇక్కడే ఉంది. సీతా రామ లక్ష్మణ సమేత వనవాస దృశ్యాలు సజీవ సాక్ష్యాలను బట్టి అరణ్యవాస సమయంలో మూడు సంవత్సరాల పాటు పంచవటి కేంద్రంగా ఐదు మర్రి చెట్ల మధ్య కుటీరం ఏర్పాటు చేసుకుని ఇక్కడ ఉన్నట్లు పురాణాల బట్టి తెలుస్తోందనే చెప్పవచ్చు.



రామయ్యకు ముంచుకొస్తున్న
పోలవరం ముంపు

- దక్షిణ అయోధ్యపై కేంద్ర పెద్దల కక్ష సాధింపు
- ముంపు పై నోరు మెదపని రాష్ట్ర పాలకులు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఓ పక్క ఆంధ్రాలో కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక పోలవరం నిర్మాణం శరవేగంగా పూర్తి అవుతూ 2027 జూన్ నాటికల్లా ప్రాజెక్టుని పూర్తి చేస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం పోలవరం పై సమీక్షలు నిర్వహిస్తూ ప్రాజెక్టు పనులను పరుగులు పెట్టిస్తుంటే భద్రాద్రి ప్రజల గుండెల్లో గోదావరి పారుతుందని చెప్పాలి. 2022 జూలైలో వచ్చిన వరదలకు కారణాలను తెలియజేయాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీర్ల బందంతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ సుదీర్ఘకాలం అధ్యయనం చేసి 2023 ఫిబ్రవరిలోనే భద్రాచలం ముంపుకి కారణం పోలవరం బ్యాక్ వాటర్ ఏ నని తేల్చి చెప్పింది. అదే కమిటీ ఇచ్చిన ప్రధాన అంశాలలో పోలవరం వద్ద కేవలం కాపర్ డాం ప్రభావంతోనే భద్రాచలంలో ఈ స్థాయిలో వరద ముంపు సంభవించిందని పూర్తిస్థాయిలో ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం మొత్తం జల సమాధి కాక తప్పదని హెచ్చరిస్తూ దానికి ప్రత్యన్య మార్గంగా కరకట్ట పునర్నిర్మాణం జరగాలని ఆ పునర్మాణానికి 830 కోట్ల ఖర్చవుతుందని నివేదిక రూపంలో రాష్ట్ర సర్కార్‌కి అందించింది. అనంతరం జరిగిన రాజకీయ మార్పుల్లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన తొలి నెలలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో ముఖాముఖి నిర్వహించి పోలవరం ముంపు సమస్యతో పాటు ఐదు పంచాయతీల విషయం కూడా చర్చించారని ఆ పార్టీ వర్గాలు తెలియజేసినప్పటికీ తర్వాత కాలంలో ఆ దిశగా ఇటు తెలంగాణ ప్రభుత్వం గానీ అటు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి సర్కార్ గాని ముంపు నివారణ చర్యలకు ఏ మాత్రం ముందుకు వచ్చిన దాఖలు కనిపించలేదు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పడ్డ కూటమి సర్కార్‌కి కేంద్రంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కేంద్ర సర్కారు వడివడిగా నిధులు కేటాయిస్తూ దక్షిణయోధ్యగా విరజులుతున్న భద్రాచలం ముప్పు పై మాత్రం కేంద్ర పెద్దలు నోరు విప్పక్క పోవటం ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న అంశంగా చెప్పాలి. 100 ఏళ్ళుగా వివాదంలో రగులుతున్న అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించిన బిజెపి పెద్దలు చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న భద్రగిరి పై మాత్రం కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తుందని స్పష్టమవుతుంది. ఇప్పటికే ముంపు పేరుతో మండలాలను విభజించి భద్రాచలం ప్రాధాన్యతను తగ్గించిన బిజెపి సర్కార్ ముంపు విషయంలో కూడా భద్రగిరికి అన్యాయమే చేస్తుందని తెలుస్తుంది. ఓ పక్క కేంద్ర సాధింపు కొనసాగటం ఓ భాగమైతే ముంపు పై ఇంజనీర్ నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికతో కేంద్రంపై పోరాల్సిన రాష్ట్ర సర్కార్ మాకేం సంబంధం లేనట్టుగా వివరిస్తుంది. రామాలయ అభివృద్ధి కోసం మాడవీధుల స్థల సేకరణ కోసం రూ.34 కోట్ల 40 లక్షలను విడుదల చేసి మాడవీధుల శంకుస్థాపనకు ముందుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అపనందించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నప్పటికీ ముంపు సమస్య పరిష్కరించకుండా మాడవీధులు అభివృద్ధి చేసిన ప్రయోజనం ఏమిటన్న ప్రశ్న ఇప్పుడు అందరిలో మొదలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం చేసిన స్థల సేకరణ మొత్తం 2022 వరదల్లో ముంపు గురైన ప్రాంతమే కావడంతో భవిష్యత్తులో ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతం మొత్తం జల సమాధి కాక తప్పదని తెలిసిన కరకట్టకు కావలసిన నిధులను కేటాయించకపోగా కేంద్రంతో పోరాటానికి కూడా రాష్ట్ర సర్కారు ముందుకు రాకపోవడం ఈ ప్రాంతం పై అటు కేంద్రం ఇటు రాష్ట్రం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని చెప్పాలి.

రాష్ట్ర సర్కార్ అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంపై పోరాడాలి



భద్రాచలంలో వరదల ముంపుకి పోలవరం బ్యాక్ వాటర్ ఏ కారణమని నిపుణుల కమిటీ తేల్చి చెప్పినా రాష్ట్ర సర్కార్ నోరు మెదపక పోవటం విడ్డూరంగా ఉంది. 2006వ సంవత్సరంలోనే పోలవరం ముంపుని ముందే పసికట్టిన సీపీఐ(ఎం) ఎన్నో పోరాటాలు చేసి ఎంతోమంది నాయకులు జైలు జీవితం కూడా గడిపారు. పోలీసుల లాఠీలను తూటాలను సైతం ఎదుర్కొన్నాం. ఆరోజు సీపీఐ(ఎం) ఏదైతే చెప్పిందో ఈరోజు నిపుణుల కమిటీ కూడా అదే తేల్చి చెబుతుంది. ఇప్పటికైనా భద్రాచలంపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కక్ష పూరిత వైఖరిని అన్ని రాజకీయ పక్షాలు అర్థం చేసుకొని కేంద్రంపై పోరాటానికి సిద్ధం కావాలి. 2023లో ఇచ్చిన నిపుణుల కమిటీ నివేదికను అవసరమైతే రాష్ట్ర సర్కార్ న్యాయస్థానాన్ని ఆశ్రయించే ప్రయత్నం కూడా చేయటం లేదు. ముంపు నుండి భద్రాచలం రక్షించాలంటే 830 కోట్ల రూపాయలతో కరకట్ట పునర్నిర్మాణం జరగాలని నిపుణుల కమిటీ నివేదిక రూపొందించిన నేపథ్యంలో కరకట్ట నిర్మాణం జరగకుండా ఆలయాన్ని అభివృద్ధి చేయటం హాస్య స్పందనని సీపీఐ(ఎం) భావిస్తుంది. మాడవీధుల అభివృద్ధి రామాలయ అభివృద్ధితో పాటు భద్రాచలం పట్టణానికి రక్షణ కలగాలంటే కచ్చితంగా కరకట్ట పునర్ నిర్మాణం జరగాల్సిన అవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. లేనిపక్షంలో భద్రాచలం ముంపుపై పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉమ్మడి పోరికి సిద్ధమవుతాం.

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం అభివృద్ధిపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



సుదీర్ఘకాలం తర్వాత సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావటం అభినందనీయం. అదే సందర్భంలో కళ్యాణానికి వస్తున్న ముఖ్యమంత్రి భద్రాచలం అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలి. కేవలం మాడవీధులకు శంకుస్థాపన చేసి అభివృద్ధి అనడం సరైనది కాదు. కచ్చితంగా రామాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిందే. అదే సందర్భంలో విభజన సమస్యపై పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి ఐదు పంచాయతీలను తెలంగాణలోకి తీసుకొచ్చే బాధ్యత కూడా ముఖ్యమంత్రిపై ఉందని గుర్తించాలి. పోలవరం ముంపునకు భద్రాచలం బలి కాకుండా కరకట్ట పునర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరతను ముఖ్యమంత్రి దృష్టి పెట్టి పరిష్కరించాలి. ముఖ్యమంత్రి మంత్రులు భద్రాచలం అభివృద్ధిపై సమిష్టిగా నిర్దిష్టమైన ప్రకటన చేసి శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం)గా నవతెలంగాణ పత్రిక నుండి కోరుతున్నాం.

ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-మధిర

ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్ మాజీ మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకర్ల చంద్రం వర్ధంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలోని మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు కుటుంబ సభ్యులు శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత శ్రీ మల్లాది హనుమంతరావు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. అన్నదానం నిర్వహించిన కుమారుడు కార్తికేయ, కుమార్తె దేవి శ్రీ శ్రావ్యకు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే ప్రభుత్వంతో సంప్రదింపులు

- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బోనకల్

ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే పిఆర్‌టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తారని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు తెలిపారు. బోనకల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో భాగంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధ్యమైనంత తొందరలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చే చైల్డ్ కేర్ లీవ్‌ను వారి సర్వీస్ కాలంలో మొత్తం వినియోగించుకునేలా, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాత టైం టేబుల్ విధానాన్ని కొనసాగించేలా చూడనున్నట్లు స్పష్టం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తించేలా తమ ఎమ్మెల్సీ శాసనమండలిలో ఈ సమస్యపై ప్రత్యేకంగా మాట్లాడుతారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి జాప్యం లేకుండా బెనిఫిట్స్ వెంటనే అందేలా తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. సిపిఎస్ రద్దు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్టీయు రాష్ట్ర నాయకులు రెబ్బా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం లబ్ధిదారుని కుటుంబాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పాయం

నవతెలంగాణ- బూర్గంపాడు

సన్న బియ్యం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విందు చేయను న్న నేపథ్యంలో బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడి పరి సర ప్రాంతాలను సమీక్షించారు. బూర్గంపాడు మండ లంలోని సార పాకలో గల సన్న బియ్యం లబ్ధిదారుని ఇంటిని శనివారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని ఆయన అన్నారు. సీఎంకు కృతజ్ఞతలు తెలియ జేసి అదేవిధంగా తెలంగాణ రా ష్ట్రం ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం అమలు పరిచారని ఆయన అన్నారు.లబ్ధిదారుల కు టుంబం సభ్యులతో విందులో పాల్గొనాలని ఆ కుటుం బ సభ్యుల ఆనందంలో పాలుపంచు కో వాలని ఒక మంచి ఆలోచనతో నియోజకవర్గమైన బూర్గంపాడు మండలం సారపాక గ్రామం లో ఇంత చక్కని గొప్ప కార్యక్రమాలు చేపట్టిన ముఖ్యమంత్రి కి హృదయ పూ ర్వక ధన్యవాదా లను ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఈకార్యక్ర మంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ,బూర్గంపాడు మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో గురువులు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ- దుమ్ముగూడెం : కొత్తపల్లి ఏహెచ్ ఎస్ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, నాడు విద్య బుద్దులు నేర్పిన గురువులతో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు నేర్పిన విద్యాబుద్ధులతో ప్రభుత్వ ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఉన్నత ఎత్తుకు ఎదిగామని గురువుల రుణం తీరనిది అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో నాటి గురువులు పి లక్ష్మయ్య ,వి నారాయణ , టి ఏసు పాదం, పి వీరభద్రం, చెన్నారావు, సిహెచ్ రామస్వామి, కే అభిమన్యు , పి నాగేశ్వరరావు లతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జై భీం నినాదాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సబ్ ప్లాన్ పనులు ప్రారంభం

కోటిపైబడిన నిధులు వ్యయం

దళిత, గిరిజన కాలనీల్లో మౌళిక సదుపాయాల కల్పించడమే లక్ష్యం

ఎమ్మెల్యే జారె



నవతెలంగాణ-అశ్వారావుపేట

దళిత, గిరిజన నివాసాల్లో మౌళిక సదుపాయాల కల్పనే నా లక్ష్యమని, అందుకే కోటి 82 లక్షల 50 వేల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో భారత దేశ ప్రథమ ఉప ప్రధాని, దళిత జాతి వైతాళికులు బాబు జగ్జీవన్ రావు జయంతి రోజునే మౌళిక వసతులు కల్పించేందుకు శ్రీకారం చుడుతున్నానని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండలంలోని అయిదు పంచాయితీల్లో పర్యటించి పలు అభివద్ది పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా అచ్యుతాపురంలో బాబు జగ్జీవన్ రావు జయంతిని గ్రామస్తుల మధ్య వేడుకలు నిర్వహించి సామాజిక న్యాయం కోసం విశేష కృషిచేసిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. వినాయకపురం, నారాయణపురం కాలనీల్లో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అచ్యుతాపురం ఎస్సీ కాలనీలో రూ.30 లక్షలు వ్యయంతో 6 పనులకు, నారం వారిగూడెంలో రూ.10 లక్షల వ్యయంతో 2 పనులకు, తిరుమలకుంటలో రూ.5 లక్షల వ్యయంతో ఒక పనికి, కొత్త మామిళ్ళ వారిగూడెంలో రూ.10 లక్షలు వ్యయంతో 2 పనులకు, వినాయకపురంలో రూ.68 లక్షల వ్యయంతో 14 పనులకు, నారాయణపురం కాలనీలో రూ.49 లక్షల 50 వేల వ్యయంతో 10 పనులకు శంకుస్థాపన చేశారు. కోయ రంగాపురంలో ఐటీడీఏ రూ.10 లక్షల నిధులతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నానని, ముఖ్యంగా పేద మధ్య తరగతి ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి తన ద్వారా మెరుగైన వైద్యం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్, ఆయా పంచాయితీల కార్యదర్శులు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరి, వేల్పుల సత్యనారాయణ, అచ్యుతాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు చంద్రశేఖర్ పాల్గొన్నారు

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలి
- విలువలతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరం
- జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ



నవతెలంగాణ కామేపల్లి

విద్యారంగంలో రాణింపుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన కామేపల్లిలో అమిరినేని ఎడ్యుకేషనల్ సొసైటీ గీతాంజలి విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను ఆ విద్యాలయం అధినేత అమిరినేని దయానంద్ ఆధ్వర్యంలో విద్యార్థులు,వారి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల భా గస్వామ్యంతో శనివారం ఘ నంగా నిర్వహించారు.ఈ వేడు కల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డిఈ ఓ సత్యనారాయణ మా ట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యారంగంలో రాణించి ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపుని చ్చారు.గీతాంజలి విద్యా యంలో విద్యార్థులకు క్రమ శిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించి స్ఫూర్తిదా యకంగా నిలవడం, ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందటం గర్వకారణం అన్నా రు.కరస్పాండెంట్ అమిరినేని దయానంద్,ఉపాధ్యాయుల బృందంను అభినందించారు. విద్యార్థుల ప్రతిభ పాటవాల ను, సామర్థ్యాలను సాధించ డం సైతం ప్రశంసనీయమన్నా రు.నేటి సమాజంలో విలువల తో కూడిన విద్యను విద్యార్థుల కు అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఎంతై నా ఉందన్నారు.విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు.వివిధ పోటీల్లో గెలుపొందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఇబ్రహీం- సాజిదా బేగం దంపతుల కుమార్తె షేక్ సల్మా తోపాటు పలువురు విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. వారి ప్రతిభను ప్రశంసించా రు.పండుగ వాతావరణంలో నిర్వహించిన విద్యాలయం వార్షికోత్సవ వేడుకల్లో విద్యా ర్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రతి ఒక్కరినీ ఎంతగా నో అలరించాయి. ఈవేడుకల్లో ఫెమ కన్వీనర్ ముప్వా శ్రీనివా సరావు, ట్రస్మా స్టేట్ వ్యవస్థాప క అధ్యక్షులు కేశ వీరన్న, ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ ఐ వి రమ ణ, ట్రస్మా జి ల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, ట్రస్మా జి ల్లా కార్యదర్శి నాయుడు వెంక టేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎం.నసరయ్య,జిల్లా ఉపాధ్య క్షులు కే.వెంకటేశ్వరరావు, వెం కమరాజు, ఉపాధ్యాయులు ఏ.రామారావు,జి.రమేష్,గ్రా మ పెద్దలు భాగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్

నవతెలంగాణ -కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం అయ్యాయని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల వలన వర్షాకాలం, యాసంగి పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టాలను చవి చూస్తున్నారని అన్నారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి, కళ్లాలలో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్క జొన్న పంటలు నీటి పాలు అయ్యాయని, రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు మిర్చికి క్వింటాలుకు రూ. 25 వేలు, వరి, మొక్క జొన్నలకు క్వింటాకు రూ .30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలని అన్నారు.

గుర్తుకొస్తున్నాయ్...!

- ఆకట్టుకుంటోన్న అడవి బిడ్డల ఆచారాలు
- అపురూపం జీవన విధానం
- సజీవ సంస్కృతీ @ ట్రైబల్ మ్యూజియం
- భావితరాలకు విలువైన సమాచార వేదిక
- ఐటీడీఏ పీవో రాహుల్ దూరదృష్టి
- అన్నీ హంగులతో ట్రైబల్ మ్యూజియం
- త్వరలో ప్రారంభానికి సిద్ధం





నవతెలంగాణ-భద్రాచలంరూరల్

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ఆలోచన ప్రతి విషయంలో డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం. గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కతి సాంప్రదాయాలు ఆచారాలు జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్‌గా మారింది.

సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం....

భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతీకి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సంప్రదాయాలు జీవన విధానం పండుగలు ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతీ సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గిరిజనుల ఇల్లు, వాకిళ్ల, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళలు కూడా శోభయామానంగా ఉన్నాయి.



ఈ ట్రైబల్ మ్యూజియంను ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్ ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియంకు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు ట్రెడిషనల్ హౌస్‌లు ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక వీదిలంకరణతో అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతీ సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు.

విపత్తులైన.. ఉత్సవాలైన.. మేమున్నాం..!

నిస్వార్థ సేవకులకు నిలయం భద్రాచలం...

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

దక్షిణ యోధ్యగా విడుదలుతున్న భద్రాచలంలో ప్రతి ఏటా శ్రీరామనవమి ముక్కోటి ఏకాదశి వంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాలతో పాటు ప్రతి ఏటా గోదావరి అమ్మ ఉగ్రరూపానికి వచ్చే విపత్తులకు సైతం భద్రాచలమే కేంద్రం అని చెప్పాలి. ఆహ్లాదకరమైన వాతావరణం, అందమైన ప్రకృతి వలయం దక్షిణ భారత వనిలోనే అతిపెద్ద చరిత్ర గల దివ్య క్షేత్రం అయిన భద్రాచలంలో చుట్టూ అలుముకున్న అటవీ ప్రాంతంలో ఆదివాసీల జీవనం కొనసాగుతుందన్న విషయం తెలిసిందే. అతిపెద్ద ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంపై నాగరికతకు మూలపురుషులైన ఆదివాసీలను కాపాడుకుంటూనే దేశ నలుమూల నుండి వచ్చే యాత్రికులకు ఆతిథ్యం ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఓ పక్క ఉత్సవాలకు వచ్చే యాత్రికులకు సేవలందించడంతోపాటు ప్రతి సంవత్సరం జూలై ఆగస్టు మాసాలలో గోదావరి అమ్మ ఉగ్రరూపానికి నిర్వాసితులయ్యే లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా నిలవాల్సిన బృహత్తర బాధ్యత సైతం ఈ పట్టణ వాసులు పైనే ఉందని చెప్పాలి. ఎన్నో ప్రత్యేకతలకు న్యాయంగా ఉన్న భద్రాచలం పట్టణంలో నిస్వార్థ సేవకులకు కూడా కొరత లేదని విపత్తులైన ఉత్సవాలైన మేమున్నామంటూ తమ ఔదార్యాన్ని చాటుతూ సొంత ప్రాంతాన్ని కాపాడుకోవటమే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులను సైతం అక్కున చేర్చుకొని భద్రాద్రి సేవా కార్యక్రమాలకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా నిస్వార్థ సేవలు అందిస్తున్నారు.

బండారు చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ సేవలు...

ఈ ప్రాంత ప్రజల కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించి నరా అంతక నక్సలైట్ల చేతిలో అసువులు బాసిన బండారు చందర్రావు పేరుతో ఏర్పాటు చేసిన బిసిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరాయంగా



కొనసాగుతున్నాయి. కరోనా సమయంలో కరోనా ఐసోలేషన్ సెంటర్ ను పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసి సుమారు 250 మంది కరుణ రోగులకు వైద్య సేవలతో పాటు అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యంతో ఇండ్లకు తిరిగి వెళ్లేలా ఐసోలేషన్ సెంటర్ ని నిర్వహించి స్థానిక ప్రజలతో పాటు ఉన్నత అధికారుల ప్రశంసలు పొందారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం వైద్యుల దినోత్సవం ఉపాధ్యాయ దినోత్సవాల సందర్భంగా వైద్యులను ఉపాధ్యాయులను సన్మానిస్తూ గౌరవిస్తూ వారి సేవలను గుర్తించడంతోపాటు సమాజంలో వారుకున్న గౌరవ మర్యాదలు పెరిగే విధంగా బీసీ ఆర్ ట్రస్ట్ నిరంతరంగా సేవలను కొనసాగిస్తుంది. అంతేకాకుండా ఈ ప్రాంతంలో విద్యను అభ్యసించి ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులను సైతం ప్రోత్సహిస్తూ వారికి ఆర్థిక సహకారాన్ని కూడా అందించడంతోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములవుతూ అమరవీరుల గౌరవం పెరిగేలా బి సి ఆర్ ట్రస్ట్ కొనసాగుతుంది.

యలమంచి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు..

భద్రాచలం నియోజకవర్గంలో ఒకరైన ఎలమంచి సీతారామయ్య పేరుతో ఏర్పాటు చేసిన వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఏజెన్సీ ప్రాంతానికే తలమాణికమని చెప్పాలి. వరదల సమయంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 15 రోజుల పాటు వందలాది మంది నిర్వాసితులకు ఉదయం అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు అందించి నిర్వాసితులకు అండగా నిలవడంతో పాటు కరోనా సమయంలో ఉపాధి లేక పస్తులు ఉంటున్న పేదలకు ప్రతిరోజు నిత్యవసర వస్తువులను దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా అందించి శభాష్ అనిపించుకుంటున్నారు. ఏజెన్సీ మండలమైన దుమ్ముగూడెంలో వేసవికాలంలో సంభవించే అగ్ని ప్రమాదాల కా రణంతో నిర్వా సితులయిన కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి కావలసిన వస్తువులను అందించడమే కాకుండా ఆర్థిక సహకారాన్ని కూడా వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తుంది. ప్రతి సంవత్సరం నిర్వహించే మహనీయుల వర్ధంతిలు, జయంతుల సందర్భంగా వృద్ధాశ్రమాలలో పండ్లు, పాలు పంపిణీ చేయడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ అమరవీరుల పేరున వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ నిలబెడుతుందని చెప్పాలి.

ఏజెన్సీ ప్రాంతంలో లైన్స్ క్లబ్ సేవలు...

భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో దినంతరం ఏదో ఒక ప్రాంతంలో సేవలందిస్తున్న లైన్స్ క్లబ్ పట్టణంలో ప్రతి సంవత్సరం వచ్చే వరదల సందర్భంలో నిర్వాసితులైన నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ కావలసిన నిత్యవసర వస్తువులను అంది ంచ డ వే ం కాకుండా పునరావాస కేం ద్రాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు అగ్ని ప్రమాదాలు జరిగి సర్వం కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించడం, పుస్తకాలు ఇప్పించడంతోపాటు మారుమూల గిరిజన ప్రాంతాలలో నివసించే నిరుపేద కుటుంబాలకు ఆసరాగా లైన్స్ క్లబ్ నిలుస్తుంది. అంతేకాకుండా శ్రీరామనవమి ముక్కోటి వంటి ఉత్సవాల సందర్భాలలో ప్రభుత్వ అధికారుల సూచనలతో చలివేంద్రాలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడంతో పాటు అవకాశం ఉన్న మేరకు అల్పాహారాలను కూడా యాత్రికులకు అందిస్తూ సేవలలో లైన్స్‌క్లబ్ ముందు ఉంటుంది.



వైద్య వృత్తికి వన్నెతెస్తున్న భద్రాచలం వైద్యులు...

హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం వంటి మహా నగరాలలో ఎన్నో అవకాశాలు ఉన్న ప్పటికీ ఈ ప్రాంత ప్రజ లకు మెరుగైన అధునాతన వైద్యాన్ని అంది ంచాలనే లక్ష్యంతో ఈ ప్రాంతాలలో వైద్యులను నిర్మించుకొని వైద్య సేవలు అందిస్తూ వైద్యం మాత్రమే మా బాధ్యత అని పరిమితులు విధించుకొని ఒకే చోట ఉండకుండా అవకాశం ఉన్న మేరకు ఇతర స్వచ్ఛంద సంస్థలతో భాగస్వాములు నిరంతరాయంగా సేవలు అందించటమే కాకుండా అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో భద్రాచలం వైద్యులు ముందుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఏ మారుమూల గ్రామాల కైనా స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే వైద్య శిబిరాలలో పాల్గొంటూ ఆదివాసి ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించడమే కాకుండా మందులను కూడా అందిస్తూ వైద్య వృత్తికే వన్నె తెస్తున్నారు భద్రాచలం వైద్యులు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు సేవలందించేందుకు ప్రభుత్వం ప్రవేట్ సంస్థలలో సైతం భద్రాచలం వైద్యుల భాగస్వామ్యం మరువలేని చెప్పాలి.

రెడ్ క్రాస్ రోటరీ సేవలు అభినందనీయం...

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా సైకిల్ సేల్ బాధితులకు ప్రత్యేకంగా ల్యాబుతోపాటు వార్డును కూడా ఏర్పాటు చేసి నిరంతరాయంగా బాధితులకు రెడ్ క్రాస్ సేవలందిస్తుంది. అంతేకాకుండా మారుతి పారామెడికల్ సహకారంతో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సుమారు 2500 మందికి ఉచిత కంటి ఆపరేషన్లను నిర్వహించి కళ్ళజోళ్లను కూడా ఉచితంగా అందిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో అంధత్వ నివారణకు రెడ్ క్రాస్ కృషి చేస్తుంది. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్లు జర్మనీ నుండి తెప్పించిన కృత్రిమ కాళ్ళనీ అందించడంతోపాటు పేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి పేదరిక నిర్మూలనకు రోటరీ క్లబ్ కృషి చేస్తుంది. అంతేకాకుండా పేదలు ఆర్థికంగా స్థిరపడాలని లక్ష్యంతో తోపుడుబండులను ఉచితంగా అందించి వ్యాపార అభివృద్ధికి రోటరీ క్లబ్ కృషి చేస్తుంది.

పర్యావరణాన్ని కాపాడుతున్న గ్రీన్ భద్రాద్రి..

భద్రాచలం పట్టణ వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ప్రముఖుల భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం జూన్ నుండి సెప్టెంబర్ వరకు పట్టణ వ్యాప్తంగా మొక్కలు నాటి పరిరక్షించడమే కాకుండా వేసవికాలంలో నీళ్లను పోసి మొక్కలను సంరక్షించడం కూడా గ్రీన్ భద్రాద్రి, బాధ్యతగా స్వీకరిస్తుంది. అంతేకాకుండా అకారణంగా ఎదిగిన చెట్లను నరికే వారిపై ఫిర్యాదులు చేసి వారిచే మరో మొక్కను




నాటించి భవిష్యత్తులో అటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా అధికారులతో కౌన్సిలింగ్ ఇప్పించి పచ్చదనం యొక్క ప్రాధాన్యతను ప్రపంచానికి తెలిసే విధంగా గ్రీన్ భద్రాద్రి, నిర్వాకులు కృషి చేస్తున్నారు.

ఏజెన్సీలో వ్యక్తులుగా, వ్యక్తిగతంగా అనేక రకాల సేవలు..


అనేక రకాల స్వచ్ఛంద సంస్థలలో భాగస్వాములు అవటమే కాకుండా తమ వ్యక్తిగతంగా కూడా ఈ ప్రాంత ప్రజలకు అనేక రూపాలలో సేవలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిస్వార్థ సేవకులు భద్రాచలంలో ఉన్నారని చెప్పాలి. ప్రధానంగా పాకాల దుర్గాప్రసాద్, జీఎస్ శంకర్‌రావు, గొల్ల భూపతిరావు, పల్లంటి దేశప్ప, భీమవరపు వెంకటరెడ్డి, చిట్టి నీడు రామలింగేశ్వరరావు, షేక్ అజీమ్, అభినేని శ్రీనివాసరావు, గాదే మాధవరెడ్డి, పలివెల రవికుమార్, ధనకొండ రాఘవయ్య, ఎస్ఎల్ కాంతారావు, వంటి ఎందరో ప్రముఖులు తాము సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు సహాయం పడాలన్న లక్ష్యంతో నిస్వార్థంగా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవలందిస్తూ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థానాన్ని కల్పించుకున్నారు.

అదిగో భద్రాద్రి..!



- గౌతమీ నది తీరాన వెలసిన దివ్య క్షేత్రం
- దమ్మక్క నుంచి శ్రీరామదాసు వరకూ...
- భక్తున్ని చెర నుంచి రామలక్ష్మణుల విముక్తి
- అభివృద్ధికి నోచుకోని పంచవటి

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



అదిగో భద్రాద్రి... గౌతమి ఇదిగో చూడండి.. దక్షిణ భారత దేశంలోని తెలంగాణ రాష్ట్రంలో పావన గోదావరి తీరాన వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం. మేరువు మేనకల కుమారుడైన భద్రుడు శ్రీరామునికి పరమ భక్తుడు. అతనికిచ్చిన మాట ప్రకారం శ్రీరాముడు సీతా లక్ష్మణ, ఆంజనేయ సమేతంగా ఇక్కడ వెలిసినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. పౌరాణిక ప్రాశస్త్యంతో పాటు ఘనమైన చరిత్ర కల భద్రాద్రి క్షేత్ర స్థలపురాణం ప్రకారం భద్రాచలం సమీపంలోని భద్రిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పోకల దమ్మక్క అనే భక్తురాలు శ్రీరామునిపై అచంచలమైన భక్తి విశ్వాసాలతో నిత్యం సేవిస్తుండేది. ఒకనాడు శ్రీరాముడు ఆమెకు స్వప్నంలో కనిపించి భద్రగిరిపై వెలసి ఉన్నానని, భక్తులందరూ తనను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయమని, ఇందుకు ఇంకో భక్తుని సహకారం కూడా ఆమెకు ఉంటుందని చెప్పి అదృశ్యమయ్యాడంట! దమ్మక్క తన కల గురించి గ్రామస్థులకు తెలిపింది. భద్రగిరిపైకి వెళ్లి అక్కడ ఉన్న రామునికి పందిరి వేసి రోజు పండ్ల నైవేద్యం పెట్ట సాగింది. ప్రతి ఏడాది సీతారాముల కల్యాణాన్ని కూడా ఘనంగా నిర్వహించేదంట!

గోపన్న నిర్మించిన గోపురం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి గ్రామానికి చెందిన కంచర్ల గోపన్న గోల్కొండ ప్రభువు తానిషా కొలువులో పనిచేస్తున్న అక్కన్న మాదన్నలకు మేనల్లుడు. మేనమాల సహకారంతో కంచర్ల గోపన్న పాల్వంచ తాలూకా తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తుండేవాడు. భద్రాద్రిపై వెలసిన శ్రీరాముని గురించి తెలిసి రామునిపై అమితమైన భక్తి విశ్వాసాలతో ప్రజల నుంచి పన్ను రూపంలో వసూలు చేసిన ఆరు లక్షల మొహరీలతో భద్రాద్రి రామునికి ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని కట్టించాడు. ఇది తెలిసి ఆగ్రహించిన తానిషా గోపన్నను కారాగారంలో పెట్టించి శిక్షించాడు. 12 సంవత్సరాలు ఖైదులో నానాకష్టాలు అనుభవించిన గోపన్న కారాగారంలోనే తన దుస్థితిని శ్రీరామునికి తెలియజేస్తూ వందలాది కీర్తనలు ఆలపించి భక్త రామదాసుగా పేరొందాడు. రామదాసు ప్రార్ధనలు ఫలించి శ్రీరాముడు లక్ష్మణుడు స్వయంగా వచ్చారట. తానీషాకు 6 లక్షల మొహరీలు చెల్లించి రసీదు తీసుకొని, రామదాసును ఖైదు నుంచి విడిపించారు. భద్రాచలం వెళ్తే శ్రీరామదాసు రామలక్ష్మణులకు, సీతాదేవికి చేయించిన ఆభరణాలు, శ్రీరాముడు స్వయంగా చెల్లించిన మొహరీలు, అప్పటి పరికరాలను చూడవచ్చు.



పర్ణశాల ప్రాశస్త్యం

భద్రాచలం నుంచి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్ణశాలను కూడా తప్పకుండా చూడాల్సిందే! త్రేతాయుగంలో వనవాసం సమయంలో సీతారామలక్ష్మణులు నివసించిన పంచవటిగా పేరొందిన పర్ణశాల ఇదేనని, రామాయణ గాధలోని కొన్ని ఘట్టాలకు ఇవి సజీవ సాక్ష్యాలని భక్తుల విశ్వాసం. ఇక్కడే అమ్మవారు నారచీరలు ఆరబెట్టుకున్న గుర్తులను కూడా చూడవచ్చు. భద్రాచలంలో వెలసిన శ్రీ రామాలయంలో శ్రీ పాంచరాత్ర ఆగమ సిద్ధాంతం ప్రకారం పూజలు, కైంకర్యాలు జరుగుతాయి. జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించవలసిన క్షేత్రం భద్రాచలం. ఎంతో ప్రాశస్త్యం ఉన్న పర్ణశాల నిరాదరణకు గురవుతోంది. అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది.

చరిత్రకారునికి జన్మనిచ్చిన నేల నేలకొండపల్లి

- ఆధ్యాత్మిక, సామాజిక వాగ్గేయకారుడు భక్త రామదాసు

నవతెలంగాణ-నేలకొండపల్లి



గొప్ప చరిత్రకారునికి జన్మనిచ్చిన నేలగా నేలకొండపల్లి ప్రసిద్ధికెక్కి నేడు ప్రపంచ పటంలో నిలిచింది. ఆధ్యాత్మికతను, సామాజిక స్పృహను మేళవించి చరిత్ర పుటల్లో తనకంటూ పేజీని నిలుపుకొని నేలకొండపల్లి ప్రాంతానికి వన్నెతెచ్చిన ఆధ్యాత్మిక వాది ప్రముఖ వాగ్గేయకారుడు భక్త రామదాసు. శ్రీరాముని అపరభక్తగ్రేశ్వరుడిగా, భక్త రామదాసుగా ప్రసిద్ధికెక్కిన కంచర్ల గోపన్న జన్మించిన ప్రాంతం నేలకొండపల్లి కావడం ఇక్కడి ప్రజలు తాము చేసుకున్న పుణ్యంగా భావిస్తారు. భక్త రామదాసు అసలు పేరు కంచర్ల గోపన్న 17వ శతాబ్దానికి చెందిన తెలుగు కవి, భక్తుడు, సామాజిక సంస్కర్త. ఆయన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామికి అత్యంత భక్తుడై ఆయనను కీర్తించి భక్త రామదాసుగా ప్రసిద్ధికెక్కారు. 1620లో నేలకొండపల్లి గ్రామంలో బ్రాహ్మణ కుటుంబంలో లింగన్న మూర్తి కామాంబ దంపతులకు జన్మించారు. 1668 లో (68ఏళ్ల వయసు) పరమపదించారు. భార్య పేరు కమలమ్మ. రామదాసు నివసించిన ఇల్లు ధ్యాన మందిరంగా నేడు విలసిల్లుతూనే ఉంది. ఆయన ఉపయోగించిన వస్తువులు బావి, కాంస్య విగ్రహం, ఇతర సాహిత్యం, చరిత్ర మూలాలు, పరిసరాలు పర్యాటకులను నిత్యం ఆకర్షిస్తూనే ఉన్నాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణంలో అత్యంత పట్టుదలగా నిర్మాణ దక్షకుడిగా పేరు తెచ్చుకున్నారు. కుతుబ్ షాహి పాలనలో 12 ఏళ్ల పాటు గోల్కొండ జైల్లో ఏకాంత నిర్బంధంలో జీవితాన్ని గడిపారు. రామదాసు జీవితం గురించి వివిధ పౌరాణిక కథలు, తెలుగు సాంప్రదాయంలో ప్రచారంలో ఉన్నాయి. భద్రాచలం వద్ద గోదావరి నది ఒడ్డున ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని, తీర్థయాత్ర కేంద్రాన్ని నిర్మించడంలో ఆయన చేసిన కృషి కీర్తించబడుతుంది. రాముడికి ఆయన రాసిన భక్తి కీర్తనలు, ప్రజలను నిత్యం భక్తి పారవశ్యంతో రంజింపచేస్తాయి. రామదాసు జయంతోత్సవాల పేరుతో ఆయన చరిత్రను, కీర్తిని భావితరాలకు అందించడంలో పాలక ప్రభుత్వాలు, స్థానికులు నిత్యం పాటుపడుతున్న ప్రతి ఏటా లోటు కనబడుతూనే ఉంది. ప్రతి ఏటా మాఘశుద్ధ తదియ నుంచి భక్త రామదాసు జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, స్థానిక భక్త రామదాసు విద్వత్ కళా పీఠం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రామదాసు పదోతరం వారసులు కంచర్ల శ్రీనివాస్ కుటుంబీకులు పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నారు. తొలిరోజు రామదాసు కీర్తనలు, నగర సంకీర్తన, వాయిద్య ప్రదర్శనలతో మొదలై, గాన కచేరీలు, కీర్తనల గానం, వాగ్గేయకారుల ప్రదర్శనలతో మూడు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతున్న స్థానిక భక్తులలో ఉత్సాహం కొరవడుతూనే ఉంది. జయంతోత్సవాలకు మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరవుతూ రామదాసు చరిత్రను భావితరాలకు అందించేందుకు అవసరమైన దిశా నిర్దేశం చేస్తున్న ఆచరణలో మాత్రం అనుకున్న స్థాయిలో ముందుకు సాగడం లేదు.

దండకారణ్యంలో నీలకంఠుడు



"చుట్టూ ఎత్తైన కొండలు... నిర్మానుష్యంగా ఉండే పచ్చని అడవులు.. గలగల పారేటి జలాశయాలు.. పణి నాగ వంశీల చేత ఏడవ శతాబ్దంలో నిర్మించిన శివాలయంలో 16 స్తంభాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన శివలింగం.... ఆలయ ప్రాంగణానికి చేరుకోంగానే అంతుచిక్కని ఆధ్యాత్మికత... ఛత్తీస్‌గఢ్ కబీర్‌ధామ్ జిల్లాలోని కవార్ధా తహసీల్ పట్టణానికి దక్షిణ కోసల ప్రాంతంలోని మైఖేల్ శ్రేణి కొండల దట్టమైన అడవులలో వెలిచిన భోరాం దేవ్ (శివుడి) ఆలయంపై నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం....

- 16 స్తంభాలపై నిర్మించిన ఏడో శతాబ్దపు శివాలయం
- పణి నాగవంశీయులు నాలుగు
- సమూహాలుగా దేవాలయ నిర్మాణం





నవతెలంగాణ-చర్ల

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భోరాందేవోలో శివుడి అద్భుతమైన ఆలయం ఉంది. ఇది నాలుగు దేవాలయాల సమూహాన్ని కలిగి ఉండగా, వాటిలో మొట్టమొదటిది ఇటుకల ఆలయం. ప్రధాన ఆలయం రాతితో నిర్మించిన భోరాందేవో ఆలయం. శృంగార శిల్పాలతో కూడిన నిర్మాణ లక్షణాలు ఖజురాహో ఆలయం. ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయం లాంటి ప్రత్యేక శైలిని ఇచ్చాయి. అందువల్ల భోరాందేవో సముదాయాన్ని "ఛత్తీస్‌గఢ్‌లోని ఖజురాహో" అనే మారుపేరుతో పిలుస్తారు. ఛత్తీస్‌గఢ్ భోరాందేవో నుండి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న మరొక ఆలయం, దీనిని భోరాందేవో సముదాయంతో పాటు ప్రస్తావించారు. ఇది స్థానిక మాండలికంలో వివాహ మందిరం అని అర్థం, దీనిని దుల్హాదేవో అని కూడా పిలుస్తారు. ఇది 1349లో కవార్ధ నాగ రాజవంశానికి చెందిన రామచంద్ర దేవో పాలనలో నిర్మించబడింది. 16వ స్తంభాలపై నిర్మించిన ప్రత్యేకమైన శివలింగం ఉంది.

-స్థానం

భోరాందేవ్ ఆలయ సముదాయం ప్రస్తుత ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న దక్షిణ కోసల ప్రాంతంలోని మైకల్ శ్రేణి కొండల దట్టమైన అడవులతో కూడిన సుందరమైన అడవులలో నిర్మించబడింది. ఇది కబీర్‌ధామ్ జిల్లాలోని కవార్ధా తహసీల్ పట్టణానికి వాయువ్యంగా 18 కి.మీ దూరంలో ఉంది. భోరాందేవ్ సముదాయానికి సమీప విమానాశ్రయం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్ సమీపంలో 134 కి.మీ దూరంలో ఉంది. రాయ్‌పూర్ దేశంలోని అనేక ప్రధాన నగరాలతో బాగా అనుసంధానించబడి ఉంది. రాయ్‌పూర్ సమీప రైలు కేంద్రం బాంబే-హౌరా ప్రధాన మార్గం కూడా ఆలయ సముదాయానికి సమీప తహసీల్ పట్టణం అయిన కవార్ధా నుండి రాయ్‌పూర్ 116 కి.మీ, రాజ్‌నందగావ్ 133 కి.మీ జబల్‌పూర్ 220 కి.మీ వరకు చక్కని రోడ్డు సౌకర్యం కలదు. రాయ్‌పూర్ నుండి మధ్యప్రదేశ్ హైవే వరకు కన్హా నేషనల్ పార్క్‌ను చుట్టుముట్టే బైపాస్ రోడ్డు కూడా ఉంది.

-చరిత్ర

చరిత్ర పురావస్తు వివరాలతో సమృద్ధిగా ఉన్న ఈ ఆలయ సముదాయం, కలచురి కాలం నాటిది. 10వ-12వ శతాబ్దాల మధ్య భారతదేశంలో తూర్పు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని ప్రాంతాలను పాలించేది. వీటిని చెడి లేదా హైహయ (హేహయ) (ఉత్తర శాఖ) అని పిలుస్తారు. సమీపంలోని పురావస్తు ప్రదేశాలైన జంజ్‌గిర్, కలాచురి, నారాయణపూర్ రతన్‌పూర్ ప్రదేశాలలో కనిపించే శిల్పాలతో దగ్గరి గుర్తింపును కలిగి ఉంది. ఇటుక దేవాలయాలు పాండువుల పాలనలో నిర్మించబడ్డాయి. రాష్ట్రంలోని ఖరోడ్, పలారి, రాజిమ్ సిర్పూర్‌లలో నిర్మించిన వాటికి సమానంగా ఉంటాయి.

ఈ ఆలయాన్ని ఫణినాగ్వంష్ రాజవంశానికి చెందిన లక్ష్మణ్ దేవ్ రాయ్, గోపాల్ దేవ్ నిర్మించారు. "రాతిలో మెరిసే కవిత్వం"గా హైలైట్ చేయబడిన ఈ ఆలయ సముదాయం, తాంత్రికతను అభ్యసించిన అప్పటి దక్షిణ కోశల్ ప్రాంతంలో పాలించిన చక్రకోట నాగరాజులకు ఘనత పొందింది. ఇది ఇప్పుడు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. దీని నిర్మాణం 7వ, 12వ శతాబ్దాల మధ్య నాటిది. ఈ ప్రాంతంలోని గోండ్ గిరిజనులు భోరండియో అని పిలిచే శివుడిని పూజించడంతో, ఆ ఆలయానికి శివలింగంతో భోరండియో అని కూడా పేరు పెట్టారు.

-లేఅవుట్

సింగిల్ లేన్ అప్రోచ్ రోడ్డు ఆలయ సముదాయంలోకి వెళుతుంది. అక్కడ శివుని పర్వతం అయిన నంది చెక్కబడిన విగ్రహం ఏర్పాటు చేయబడింది. రంగురంగుల వంపు సందర్శకులను స్వాగతిస్తుంది. ఈ ప్రవేశ ద్వారం నుండి ఆలయ సముదాయానికి దారితీసే చక్కగా నిర్మించబడిన ఎస్ప్లానేడ్ ఉంది. ఎస్ప్లానేడ్ రెండు వైపులా జెయింట్ వెదురు, స్టాల్, అర్జున చెట్లు నాటిన అవెన్యూ లాగా ఉంటుంది. ఇది మైకల్ పర్వతాల నేపథ్యంలో మానవ నిర్మిత సరస్సులో ముగుస్తుంది. నారింజ-ఎరుపు రంగులో విస్తారమైన పూలతో కొమ్మలను విస్తరించే గుల్మోహర్ చెట్లు (డెలోనిక్స్ రెజియా) ఉన్నాయి. సరస్సులో తిరిగే పడవలు జెట్టీకి లంగరు వేయబడి ఉంటాయి. సరస్సు మధ్యలో ఒక ఫౌంటెన్ నీటి జెట్లను వ్యాపింపజేస్తుంది. ఆలయ సముదాయం ఈ సరస్సు ఒడ్డున ఉంది.

-భోరందేవ్ ఆలయం

దక్షిణ దిశగా ముందు భాగంలో తెరిచిన "సగం షెల్టర్లు" ఉన్న ప్రధాన గోపురం భోరందేవ్ ఆలయానికి ప్రధాన ద్వారం, దాని ఎడమ వైపున ఇష్టాలిక్ లేదా ఇటుకతో నిర్మించిన శిథిలమైన ఆలయం, కుడి వైపున హనుమంతుడి చిన్న ఎరుపు రంగు పెయింట్ చేసిన మందిరం కామసూత్రం నుండి దేవతల చిత్రాలు, శృంగార శిల్పాలతో ఆలయం బాహ్య ముఖం స్తంభన రాతితో నిర్మించబడిన ఆలయం మొదటి దశ 5 అడుగుల ఎత్తుకు నిర్మించబడిన పెద్ద వేదిక లేదా స్తంభం. వేదిక దాని బాహ్య ముఖాలపై, దానిపై చెక్కబడిన హిందూ దేవతల అనేక శిల్పాలు ఉన్నాయి.

60 అడుగులు (18 మీ) x 40 అడుగులు (12 మీ) కొలతలు కలిగిన ఈ వేదికపై నిర్మించిన ఆలయం సాంప్రదాయ హిందూ ఆలయ నిర్మాణం మండపం కలిగి ఉంది. తరువాత గర్భగృహం లేదా గర్భగుడికి దారితీసే ఒక ద్వారం లేదా మార్గం ఉంటుంది. ఇది ఆలయంలోని ప్రధాన ఆవరణ, ఇక్కడ ప్రధాన దేవత శివలింగ రూపంలో ఉన్న శివుడిని ప్రతిష్టించారు. మండపం చతురస్రంగా ప్రణాళికలో ఉంది. పరిధీయ స్తంభాలు కాకుండా నాలుగు ప్రధాన మధ్య స్తంభాలపై నిలిచి ఉంది. గర్భగుడి 9 అడుగులు (2.7 మీ) x 9 అడుగులు (2.7 మీ) కొలుస్తుంది. మూడు ఆవరణలు మార్గ మార్గాల ద్వారా అనుసంధానించబడి ఉన్నాయి.

-ఆలయం తూర్పు దిశకు ఎదురుగా నిర్మించబడింది : అక్కడ ప్రవేశ ద్వారం ఉంది. అదనంగా, దక్షిణ ఉత్తరం వైపు తెరుచుకునే మరో రెండు తలుపులు ఉన్నాయి. కానీ పశ్చిమ దిశలో తలుపు లేదు. మూడు తలుపులు తెరిచిన "సగం ఆశ్రయాలు" కలిగి ఉన్నాయి. గర్భగుడి ప్రవేశ ద్వారం శివుని, గణేశుడి చిత్రాలు కాకుండా, విష్ణువు పది అవతారాల చిత్రాలు చాలా చక్కగా చెక్కబడ్డాయి. ఈ గర్భగహం ఎత్తైన పైకప్పు వత్తాకారంలో ఉన్న కలశంతో అలంకరించబడింది. గర్భగృహం ఈశాన్య దక్షిణ భాగంలో అద్భుతమైన లంబ కోణాలను కలిగి ఉంది. ఇది ఆలయ చక్కదనాన్ని పెంచుతుంది. ప్రధాన గోపురం చుట్టూ అనేక చిన్న గోపురాలు ఉన్నాయి.

ఆలయం ముందు ప్రవేశ ద్వారం దాని ద్వారబంధంపై గంగా, యమున చిత్రాలను చెక్కబడి ఉన్నాయి.

ఆలయం లోపలి గోడలపై ఏనుగులు, పౌరాణిక బొమ్మలు ఇంద్రియ శిల్పాల ఎంటాబ్లేచర్ భాగంలో బాస్ రిలీఫ్‌లు కూడా చెక్కబడ్డాయి. బాహ్య గోడలపై ఉన్న ఇంద్రియ బొమ్మలు కామసూత్రాన్ని సూచిస్తాయి. ఈ ప్రాంతంలో అప్పటి ప్రబలంగా ఉన్న సామాజిక, సాంస్కృతిక, నిర్మాణ మతపరమైన తత్వాన్ని ప్రతిబింబించే శృంగార భంగిమలు, ఈ శిల్పాలు ఆలయం బాహ్య ముఖంపై శిఖరం వరకు మూడు అంతస్తులలో రూపొందించబడ్డాయి. గూళ్ళలో ఉంచబడ్డాయి. ప్రధాన గోపురం దిగువన నాలుగు ఇతర అనుబంధ నిర్మాణాలుగా విస్తరిస్తుంది. ప్రధాన గోపురానికి స్థిరత్వాన్ని అందిస్తుంది. ఈ ఆలయాన్ని ఎటువంటి ఆర్కిటెక్ ఇంజనీర్లు లేనప్పుడు అత్యంత మేధాసంపతితో నిర్మించడం జరిగింది.

నవతెలంగాణ

ఆధ్యాత్మిక సేవా రంగంలో.... మరువలేని

"మాగంటి" సేవలు...



ఆలయాలను పునర్మించిన ఆధ్యాత్మికవేత్త.....!
పాలకమండలి సభ్యుడిగా రామయ్యకు సేవలు.....

నవతెలంగాణ భద్రాచలం రూరల్ :

తరాలు మారిపోవచ్చు కాలం తరలిపోవచ్చు గడిచిన కాలాన్ని తిరిగి తీసుకురాలేకపోవచ్చు కానీ అంతర్ కర్మ శుద్ధితో చేసే మంచి కార్యాలను తరతరాలు మరువలేవు అని చెప్పటంలో ఏ మాత్రమూ సందేహం లేదు. ఆదివాసి ప్రాంతంలో ఆధ్యాత్మిక సేవా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని ఆలయాల అభివృద్ధితో పాటు దేవాలయాల పునర్మాణాలను చేపట్టి ఆధ్యాత్మిక సేవారంగంలో మరువలేని మాగంటి సూర్యం సేవలను రాయాలంటే అక్షరాలు చాలవనే చెప్పాలి.....

పవిత్ర గోదావరి శబరి నదుల సంఘము అయిన కూనవరం ప్రాంతంలో జన్మించిన మాగంటి సూర్యం విద్య ఆధ్యాత్మిక కళ రంగాలలో ముందు తరాలకు వెలుగునిచ్చే అస్తమించని సూర్యుడిలా ప్రకాశిస్తున్నారని చెప్పాలి. పూర్వపు భద్రాచలం డివిజన్‌లోని అంతర్భాగంగా ఉన్నటువంటి కూనవరం మండలం కాచవరం గ్రామంలో మాగంటి సుబ్బయ్య, సత్యవతి దంపతులకు జన్మించిన మాగంటి సూర్యం ప్రాథమిక విద్య గౌరీపేటలో మెట్రిక్ వరకు విద్యను అభ్యసించి కళాశాల విద్య భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించిన మాగంటి సూర్యం హైదరాబాదులో డిగ్రీ పట్టా పొందారు. ఆ రోజుల్లో మాగంటి సూర్యం పొందిన డిగ్రీతో లెక్కలేనని ప్రభుత్వ కొలువుల అవకాశాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యంతో కనీస సౌకర్యాలు కూడా లేని రోజుల్లో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను భద్రాచలం ఏజెన్సీలో స్థాపించి ఆ రోజుల్లోనే హైదరాబాద్, విజయవాడ మహా నగరాలకు ఏమాత్రం తీసిపోని కార్పొరేట్ విద్యను ఈ ప్రాంత సామాన్య విద్యార్థులకు అందించిన విద్యా ప్రదాత మాగంటి సూర్యం.

ఆధ్యాత్మిక రంగంలో మరువలేని మాగంటి సేవలు......!

విద్యారంగంలో తనకంటూ సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న మాగంటి సూర్యం తనలో ఉన్న ఆధ్యాత్మిక భక్తి భావంతో ఆధ్యాత్మిక రంగంలోనూ మర్చిపోలేని సేవలందించారు. పట్టణంలోని జూనియర్ కళాశాల సమీపంలో ఉన్నటువంటి షిరిడి సాయిబాబా ఆలయ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం కొనసాగిన మాగంటి సూర్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బాబా ఆలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా అభివృద్ధి చేశారు. బాబా ఆలయానికి అనుబంధంగా అన్నదాన సదనం నిర్మించడంతో పాటు భక్తుల సహకారంతో బాబా వారికి స్వర్ణ కిరీటం స్వర్ణహారం చేపించి అప్పటి రాష్ట్ర మంత్రివర్యులు అయిన తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా కిరీట ధారణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయదశమి పర్వదినాన సాయిబాబా పుణ్యతిధి కార్యక్రమంతో పాటు గురుపూర్ణిమ కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలను భక్తుల మదిలో మర్చిపోలేని రీతిలో నిర్వహించడమే కాకుండా బాబా ఆలయం ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కూడా మాగంటి సూర్యం అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనే ప్రారంభించారు. వేసవిలో ఆలయ ఆవరణలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ తో పాటు శ్రీరామనవమి ముక్కోటి ఉత్సవాలకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు బాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను అప్పటి మంత్రుల చేతుల మీదుగా అందించి బాబా ఆలయ ప్రతిష్టను పెంపొందించేందుకు మాగంటి కృషి చేశారు. సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్నటువంటి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని పున:నిర్మించాలని తలపెట్టిన మాగంటి సూర్యం అనుకున్నదే తడువుగా తమ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో ఆలయాన్ని పునర్ నిర్మించి భద్రాచలం ఆలయాలలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేయడంతో పాటు ప్రతి సంవత్సరం సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని తన చేతులు మీదుగా జరిపించి భక్తుల ప్రశంసలు పొందారు. గ్రామ దేవతలను సైతం ఆరాధించే మాగంటి తమ విద్యాసంస్థల ఎదురుగా కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని సైతం నిర్మించి ఆ ప్రాంత ప్రజలకు గ్రామ దేవతలా పూజల కోసం దూర ప్రాంతం తరలి వెళ్లే అవసరం లేకుండా కృషి చేశారు. మాగంటి సూర్యం చేస్తున్న ఆధ్యాత్మిక సేవలను గుర్తించిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధిలో మాగంటి సూర్యం తన మార్క్ చూపించారు. భక్తుల సలహాలు సూచనలు పాలకమండలిలో చర్చిస్తూ భక్తుల సౌకర్యాలను పెంపొందించడంలో మాగంటి సూర్యం తన ప్రత్యేకతను చూపించేవారని తనతో కలిసి ఆలయ కమిటీ సభ్యులుగా పనిచేసిన సభ్యుల బృందం నేటికీ చెపుతుంది అంటే ఆధ్యాత్మిక రంగంలో మాగంటి కృషి మరువలేమని స్పష్టమవుతుంది.

పెద్దాయన బాటలో పయనిస్తూ.....!

పదిమందిలో ఒక్కరిలా జీవించడం కంటే పదిమంది కోసం జీవిస్తే పది కాలం గుర్తుంటారని నమ్మి విద్య ఆధ్యాత్మిక కళా రంగాలతో పాటు అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి నడిచిన మాగంటి సూర్యం బాటలోనే ఆయన కుటుంబ సభ్యులు సైతం పయనించటం గమనార్హం. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తూనే ఆధ్యాత్మిక రంగంలోనూ సూర్యం కుమారులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబులు తండ్రి బాటలోనే పయనిస్తూ బాబా ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వడంతో పాటు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. అంతే కాకుండా తన తండ్రి నిర్మించిన ముత్యాలమ్మ ఆలయ పర్యవేక్షణ కూడా ఎప్పటికప్పుడు చూసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యంగలకుండా ఉత్సవాల సందర్భాలలో కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. మాగంటి సూర్యంకి కళలపై ఉన్న మక్కువతో కళారంగంలో సూర్యం చేసిన సేవలను కొనసాగిస్తూ పెద్దాయన బాటలోనే ఆయన మనుమడు సాయి సూర్య సైతం పయనిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో కవి సమ్మేళనాలు నిర్వహిస్తూ ఈ ప్రాంత కళాకారులను ప్రోత్సహిస్తూ తన తాత మాగంటి సూర్యం జీవించిన కాలంలో కవులను, కళాకారులను ప్రోత్సహించిన వారసత్వాన్ని కొనసాగిస్తూ పెద్దాయన ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకెళ్తున్నారు.

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కోట దేవదానం మాట్లాడుతూ..సమాజంలో అనేక అసమానతలను ఎదిరించి పీడిత ప్రజల పక్షాన నిలిచి అతి చిన్న వయసులోనే చట్ట సభకి ఎన్నికై ఎక్కువ కాలం పార్లమెంటు సభ్యునిగా అలాగే ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా అనేక పదవిలలో కొనసాగిన రికార్డు సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్, కోశాధికారి పేరాల నాగరాజు, సీనియర్ అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, పరిశీల శ్రీనివాస్, మాదాస్ రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో

టీఎన్జీవో ప్రెసిడెంట్, సెక్రెటరీ డెక్క నరసింహారావు, గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు, జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కార్యదర్శి పసుమర్తి అపర్ణ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ భాషా మాట్లాడారు. జగ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ, అంజిబాబు, హరి ప్రమోద్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

దమ్మపేట : మండల పరిధిలోని మందలపల్లి సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో దళిత బాంధవుడు జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులందరూ గొప్పగా చదువుకొని సమ సమాజ స్థాపనలో ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.రవి, ఎన్.అనిల్‌కుమార్, శేషగిరి, కె.మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి మండల కేంద్రమైన టేకులపల్లిలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించినట్టు పలువురు నాయకులు తెలిపారు. ఏపీఎంకే రాష్ట్ర అధ్యక్షులు మంతెన ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుజ్జునూరి ఏసయ్య, గుజ్జునూరి పవన్, కొంగర చంద్రశేఖర్, పాయం లెనిన్, ఈసం అభి, ఈసం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మి చిట్ ఫండ్ కంపెనీలో చిట్టి వేసినందుకు నష్టపోయాను

- **విలేకర్ల సమావేశంలో బాధితుడు వెంకటనారాయణ**

నవతెలంగాణ-కొత్తగూడెం

నమ్మి చిట్ ఫండ్ కంపెనీలో చిట్టి వేసినందుకు తన కుటుంబం, తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని బాధితుడు నంబూరి వెంకటనారాయణ తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం 1 టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న చిట్ ఫండ్ సంస్థలో తాను రూ.1కోటి చీటీ, రూ.50 లక్షల చీటీ, రూ.25 లక్షల చీటీ వేయగా, రూ.50 లక్షల చీట్టిని పాడుకున్నానని తెలిపారు. ఆ సమయంలో తనతో అగ్రిమెంట్ పైన చిట్ ఫండ్ యాజమాన్యం సంతకాలు చేయించుకున్నారన్నారన్నారు. తాను పెద్దగా చదువుకోకపోవడంతో వారు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టానని వాపోయారు. తనను నమ్మించి మోసం చేసి తను పాడుకోకుండానే రూ.25 లక్షల చీటీ పాడుకున్నట్లు మోసపూరితంగా సంతకాలు పెట్టించుకున్నారని ఆరోపించారు. తరువాత మోసపోయానని గ్రహించినట్లు తెలిపారు. ఈ సంఘటన పట్ల మనోవేదనతో తన భార్య నంబూరి నాగమల్లేశ్వరి మానసిక వేదనకు గురై మృతి చెందినట్లు తెలిపారు. దయచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని, ఇలాంటి అన్యాయం మరొకరికి జరగకుండా అధికారులు చిట్ సంస్థపై చర్యలు తీసుకుని, నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

బాలుర హాస్టల్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-టేకులపల్లి

మండల కేంద్రమైన టేకులపల్లిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్‌లో సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించినట్టు శనివారం తెలిపారు. విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, చక్కటి పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి దేవా, రమేష్ బాబు, రాంబాబు, ప్రసన్న, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

బకాయి పడ్డ ట్రైకార్ రుణాలు ఇవ్వాలి

నవతెలంగాణ-టేకులపల్లి

గిరిజనులకు బకాయి పడ్డ రూ.219 కోట్ల ట్రైకార్ రుణాలు వెంటనే ఇవ్వాలని గిరిజన సమైక్య కార్యవర్గ సభ్యుడు గుగులోతు రామచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7న జరిగే చలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. శనివారం టేకులపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రైకార్ 2019-2021 సంవత్సరంలో మంజూరై చెక్కులు సిద్ధం చేసి, బ్యాంకు ఖాతాలో డబ్బులు పడని లబ్ధిదారులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు.

సీపీఐ(ఎం) సోంపల్లి శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్వే

నవతెలంగాణ-బూర్గంపాడు



మండలంలోని సోంపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్వే శనివారం నిర్వహించారు. సోంపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రకటించిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామంలో మొత్తం 426 కుటుంబాలు ఉన్నాయని, పైలెట్ ప్రాజెక్టు కింద 98 కుటుంబాలని ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా కొన్ని కుటుంబాలను ఎంపిక చేయాల్సి ఉందని, అదేవిధంగా ఇల్లు నిర్మాణం చేయలేని నిరుపేద కుటుంబాలు ఉన్నారని ఆయన అన్నారు. వారికి ప్రభుత్వమే కట్టించి ఇవ్వాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని ఆయన అన్నారు. అదే విధంగా ఆత్మీయ భరోసా జాబ్ కార్డు ఉండి 20 రోజులు పని చేసిన వారికి 135 కుటుంబాలకు మొదటి విడత 6000 వేశారని, ఇంకా 20 కుటుంబాలకు ఇవ్వాల్సి ఉందని ఆయన అన్నారు. ఉపాధి పని ఇంత వరకు ఆ గ్రామంలో చూపించలేదని సర్వేలో తేలిందని ఆయన పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీ అందరికీ రావట్లేదని రేషన్ కార్డు లేదని పేరుతో పైలెట్ ప్రాజెక్టు కింద ఇల్లు మంజూరు కానీ వారు ఇంకా ఉన్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 4000 పింఛను, మాహా లక్ష్మి రూ.2500 రావట్లేదన్నారు. ఈ కార్యక్రమంలోశాఖ కార్యదర్శి నిమ్మల అప్పారావు, నస్కూరి నాగేశ్వరావు, నడిపిడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమ్యలు పరిష్కరించాలి

- **ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల ధర్నా**

నవతెలంగాణ-కొత్తగూడెం

ఆర్టీసీ విశ్రాంత కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని శనివారం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఎదురుగా ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తగూడెం డిపో నందు రిటైర్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. రిటైర్డ్ కార్మికుల ధర్నా కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సీనియర్ నాయకులు ఎంఎస్. రెడ్డి, ఏవి. రెడ్డి, రిటైర్మెంట్ నాయకులు, రిటైర్మెంట్ కార్మికులు, కొత్తగూడెం డిపో నుండి జిల్లా ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు బాణాల రాంబాబు, డిపో అధ్యక్షులు ఇసనపల్లి శామ్యూల్, డిపో సెక్రటరీ వి.జాకబ్, రీజియన్ నాయకులు వైఎస్.రావు, శివ రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాడైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఇల్లందు

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కింద పడిపోయి ఉన్న మొక్కజొన్నకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ పవర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కొమరారం, పోలారం, భద్రతండ, బొంబాయి తండా, పోచారం వంటి గ్రామాలలో అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను తక్షణమే వ్యవసాయశాఖ మంత్రి, మండల అధికారులు స్పందించకపోవడం చాలా దారుణమన్నారు.

ఇల్లందులపాడులో నేడు అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-ఇల్లందు

42 సంవత్సరాల నుండి శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా శ్రీరామ భజన మందిరం పాత ఇల్లందు నందు శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా నేడు రాత్రి 08:00 నుండి అన్నదాన కార్యక్రమం శ్రీ రామ భజన మందిరము, పాత ఇల్లందు నందు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా దసరా ఉత్సవ కమిటీ కోరింది.

ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్య బోధన అద్భుతం

నవతెలంగాణ-కొత్తగూడెం

ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్య బోధన అద్భుతమని లక్ష్మీదేవిపల్లి మండలం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.అనసూయ అన్నారు. టిడబ్ల్యూ యూపీఎస్ పృథ్వీరాజ్ నగర్ 7వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఎస్ సర్వారం పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస్ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1వ తరగతి విద్యార్థులు చేసిన ప్రభుత్వ పాఠశాల గొప్పతనం అనే నాటికను చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్ సి చైర్మన్ ఆర్ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'కూల్ డ్రింక్స్ మానేద్దాం సహజ పానీయాలే తాగుదాం'

- **జెవివి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం**

నవతెలంగాణ-కొత్తగూడెం

జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం కమిటీ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ భవనంలో "కూల్ డ్రింక్స్ మానేద్దాం సహజ పానీయాలే తాగుదాం" అనే అంశంపై ప్రజలలో అవగాహన కల్పించుటకు సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశం జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు కె.వీరభద్రం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యస్.సాయిబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.మోహనరావు, కార్యదర్శి సి.హెచ్.తిరుపాలు తదితరులు పాల్గొన్నారు. ఆర్.వెంకటేశ్వరరావు రాష్ట్ర కమిటీ రూపొందించిన కరపత్రం చదివి వినిపించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఇ.జి.ఆర్.వెస్లీ, కొత్తగూడెం మండల అధ్యక్షులు యల్.రాములు, ఇతర పెన్షనర్లు పాల్గొన్నారు.

తెలంగాణ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ మహిళ శిశు సంక్షేమ శాఖ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం మహిళా శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలుగా జి.ధనలక్ష్మి, కార్యదర్శిగా పి.రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యదర్శి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ నూతన సహాయ కార్యదర్శి జి.పద్మ, ఉపాధ్యక్షులు శారద, అనురాధ, రఘుపతి, సహాయ కార్యదర్శిగా అన్నపూర్ణ, భద్రమ్మ, కోశాధికారిగా మాధవి, వర్కింగ్ కమిటీ మెంబర్లుగా ఆదిలక్ష్మి, సుజాత, మణి, సావిత్రి, రాజేశ్వరి, నిర్మల ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని ఎక్స్‌టెన్షన్స్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి భోజనం

- **లబ్ధిదారుడు ఇంటిని పరిశీలించిన కలెక్టర్**
- **ఐటిసి పిఎస్పీడీ గెస్ట్ హౌస్‌లో సీఎం బస**

నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని సారపాకలో సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం భోజనం చేయనున్నారు. ఈ మేరకు కలెక్టర్ జితేష్. వి.పాటిల్ సన్న బియ్యం లబ్ధిదారుడు బోరం శ్రీనివాసరావు ఇంటిని శనివారం పరిశీలించారు. భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి విచ్చేయుచున్న సీఎం రేవంత్ రెడ్డి సారపాకలోని సన్న బియ్యం లబ్ధి దారుడు ఇంట్లో కొద్దిసేపు గడపనున్నారు. ఈ మేరకు సీఎం టూర్ ప్రోగ్రాం విడు దలైంది. హైదరాబాదులో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి 8:45కు బేగం పేట బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటిసి బిపిఎల్ స్కూల్ హెలి ప్యాడ్ కు ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. 10:3 0 వరకు ఐటిసి గెస్ట్ హౌస్ లో సీఎం రేవంత్ రెడ్డి బస చేసి, రోడ్డు మార్గంలో భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి బయలుదేరుతారు. 12:30 గంట ల వరకు భద్రాచలంలోని మిథిలా స్టేడియం లో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్స వంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రోడ్డు మార్గాన సారపాకలోని సన్న బియ్యం లబ్ధిదారుడు బోరం శీనివాసరావు గృహానికి చేరుకొని మధ్యాహ్నం భోజనం చేయనున్నారు. భోజనం అనంతరం ఐటిసి గెస్ట్ హౌస్‌కు చేరుకొని కొద్ది సేపు గడిపిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి 2:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా సారపాకలో బయలుదేరి 3:30 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటా రు. సీఎం పర్య టన నేపథ్యంలో మండల పరిధిలో సారపాకలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-మధిర

ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్ మాజీ మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకర్ల చంద్రం వర్ధంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలోని మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు కుటుంబ సభ్యులు శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత శ్రీ మల్లాది హనుమంతరావు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. అన్నదానం నిర్వహించిన కుమారుడు కార్తికేయ, కుమార్తె దేవి శ్రీ శ్రావ్యకు ఆర్కే ఫౌండేషన్ అనాథ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే ప్రభుత్వంతో సంప్రదింపులు

- పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బోనకల్

ఉపాధ్యాయుల సమస్యలపై తొందరలోనే పిఆర్‌టియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తారని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు తెలిపారు. బోనకల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలలో భాగంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని సాధ్యమైనంత తొందరలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలకు ఇచ్చే చైల్డ్ కేర్ లీవ్‌ను వారి సర్వీస్ కాలంలో మొత్తం వినియోగించుకునేలా, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాత టైం టేబుల్ విధానాన్ని కొనసాగించేలా చూడనున్నట్లు స్పష్టం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ వర్తించేలా తమ ఎమ్మెల్సీ శాసనమండలిలో ఈ సమస్యపై ప్రత్యేకంగా మాట్లాడుతారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి జాప్యం లేకుండా బెనిఫిట్స్ వెంటనే అందేలా తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. సిపిఎస్ రద్దు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్టియు రాష్ట్ర నాయకులు రెబ్బా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం లబ్ధిదారుని కుటుంబాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పాయం

నవతెలంగాణ- బూర్గంపాడు

సన్న బియ్యం లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విందు చేయను న్న నేపథ్యంలో బోరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడి పరి సర ప్రాంతాలను సమీక్షించారు. బూర్గంపాడు మండ లంలోని సార పాకలో గల సన్న బియ్యం లబ్ధిదారుని ఇంటిని శనివారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర ప్రభు త్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని ఆయన అన్నారు. సీఎంకు కృతజ్ఞతలు తెలియ జేసి అదేవిధంగా తెలంగాణ రా ష్ట్రం ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం అమలు పరిచారని ఆయన అన్నారు.లబ్ధిదారుల కు టుంబం సభ్యులతో విందులో పాల్గొనాలని ఆ కుటుం బ సభ్యుల ఆనందంలో పాలుపంచు కో వాలని ఒక మంచి ఆలోచనతో నియోజకవర్గమైన బూర్గంపాడు మండలం సారపాక గ్రామం లో ఇంత చక్కని గొప్ప కార్యక్రమాలు చేపట్టిన ముఖ్యమంత్రి కి హృదయ పూ ర్వక ధన్యవాదా లను ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఈకార్యక్ర మంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ,బూర్గంపాడు మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో గురువులు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ- దుమ్ముగూడెం : కొత్తపల్లి ఏహెచ్ ఎస్ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, నాడు విద్య బుద్ధులు నేర్పిన గురువులతో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు నేర్పిన విద్యాబుద్ధులతో ప్రభుత్వ ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఉన్నత ఎత్తుకు ఎదిగమని గురువుల రుణం తీరనిది అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో నాటి గురువులు పి లక్ష్మయ్య ,వి నారాయణ , టి ఏసు పాదం, పి వీరభద్రం, చెన్నారావు, సిహెచ్ రామస్వామి, కే అభిమన్యు , పి నాగేశ్వరరావు లతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జై భీం నినాదాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

జగజ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సబ్ ప్లాన్ పనులు ప్రారంభం

కోటిపైబడిన నిధులు వ్యయం

దళిత, గిరిజన కాలనీల్లో మౌళిక సదుపాయాల కల్పించడమే లక్ష్యం

ఎమ్మెల్యే జారే



నవతెలంగాణ-అశ్వారావుపేట

దళిత, గిరిజన నివాసాల్లో మౌళిక సదుపాయాల కల్పనే నా లక్ష్యమని, అందుకే కోటి 82 లక్షల 50 వేల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో భారత దేశ ప్రథమ ఉప ప్రధాని, దళిత జాతి వైతాళికులు బాబూ జగజ్జీవన్ రావు జయంతి రోజునే మౌళిక వసతులు కల్పించేందుకు శ్రీకారం చుడుతున్నానని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మండలంలోని అయిదు పంచాయితీల్లో పర్యటించి పలు అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా అచ్యుతాపురంలో బాబు జగ్జీవన్ రావు జయంతిని గ్రామస్తుల మధ్య వేడుకలు నిర్వహించి సామాజిక న్యాయం కోసం విశేష కృషిచేసిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. వినాయకపురం, నారాయణపురం కాలనీల్లో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అచ్యుతాపురం ఎస్సీ కాలనీలో రూ.30 లక్షలు వ్యయంతో 6 పనులకు, నారం వారిగూడెంలో రూ.10 లక్షల వ్యయంతో 2 పనులకు, తిరుమలకుంటలో రూ.5 లక్షల వ్యయంతో ఒక పనికి, కొత్త మామిళ్ళ వారిగూడెంలో రూ.10 లక్షలు వ్యయంతో 2 పనులకు, వినాయకపురంలో రూ.68 లక్షల వ్యయంతో 14 పనులకు, నారాయణపురం కాలనీలో రూ.49 లక్షల 50 వేల వ్యయంతో 10 పనులకు శంకుస్థాపన చేశారు. కోయ రంగాపురంలో ఐటీడీఏ రూ.10 లక్షల నిధులతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నానని, ముఖ్యంగా పేద మధ్య తరగతి ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి తన ద్వారా మెరుగైన వైద్యం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్, ఏఈ అక్షిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్, ఆయా పంచాయితీల కార్యదర్శులు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, మిండా హరి, వేల్పుల సత్యనారాయణ, అచ్యుతాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు చంద్రశేఖర్ పాల్గొన్నారు

విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలి

- విలువలతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరం

-జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ



నవతెలంగాణ కామేపల్లి

విద్యారంగంలో రాణింపుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ అన్నారు.

మండల కేంద్రమైన కామేపల్లిలో అమిరినేని ఎడ్యుకేషనల్ సొసైటీ గీతాంజలి విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలను ఆ విద్యాలయం అధినేత అమిరినేని దయానంద్ ఆధ్వర్యంలో విద్యార్థులు,వారి తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల భా గస్వామ్యంతో శనివారం ఘ నంగా నిర్వహించారు.ఈ వేడు కల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని డిఈ ఓ సత్యనారాయణ మా ట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో విద్యారంగంలో రాణించి ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపుని చ్చారు.గీతాంజలి విద్యాల యంలో విద్యార్థులకు క్రమ శిక్షణతో విలువలతో కూడిన విద్యను అందించి స్ఫూర్తిదా యకంగా నిలవడం, ఉత్తమ ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందటం గర్వకారణం అన్నా రు.కరస్పాండెంట్ అమిరినేని దయానంద్,ఉపాధ్యాయుల బృందంను అభినందించారు.

విద్యార్థుల ప్రతిభ పాటవాల ను, సామర్థ్యాలను సాధించ డం సైతం ప్రశంసనీయమన్నా రు.నేటి సమాజంలో విలువల తో కూడిన విద్యను విద్యార్థుల కు అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఎంతై నా ఉందన్నారు.విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు.వివిధ పోటీల్లో గెలుపొందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఇబ్రహీం- సాజిదా బేగం దంపతుల కుమార్తె షేక్ సల్మా తోపాటు పలువురు విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. వారి ప్రతిభను ప్రశంసించా రు.పండుగ వాతావరణంలో నిర్వహించిన విద్యాలయం వార్షికోత్సవ వేడుకల్లో విద్యా ర్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్ర మాలు ప్రతి ఒక్కరినీ ఎంతగా నో అలరించాయి. ఈవేడుకల్లో ఫెమ కన్వీనర్ మువ్వా శ్రీనివా సరావు, ట్రస్మా స్టేట్ వ్యవస్థాప క అధ్యక్షులు కేశ వీరన్న, ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ ఐ వి రమ ణ, ట్రస్మా జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, ట్రస్మా జి ల్లా కార్యదర్శి నాయుడు వెంక టేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఎం.నసరయ్య,జిల్లా ఉపాధ్య క్షులు కే.వెంకటేశ్వరరావు, వెం కమరాజు, ఉపాధ్యాయులు ఏ.రామారావు,జి.రమేష్,గ్రా మ పెద్దలు భాగం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్

నవతెలంగాణ -కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం అయ్యాయని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల వలన వర్షాకాలం, యాసంగి పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టాలను చవి చూస్తున్నారని అన్నారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి, కళ్లాలలో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్క జొన్న పంటలు నీటి పాలు అయ్యాయని, రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు మిర్చికి క్వింటాలుకు రూ. 25 వేలు, వరి, మొక్క జొన్నలకు క్వింటాకు రూ .30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలని అన్నారు.